

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE
ENABLE
NOTIFICATION



## కేసీఆర్‌ను చూస్తే గోబెల్స్ మళ్లీ పుట్టాడనిపిస్తోంది : సీఎం రేవంత్

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భారాస అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌ను చూస్తే గోబెల్స్ మళ్లీ పుట్టాడనిపిస్తోందని ఎక్స్(ట్విటర్)లో విరుచుకుపడ్డారు. ‘ఎక్స్‌లో తప్పుడు సమాచారాన్ని పోస్టు చేస్తున్నారు. మొన్న సూర్యాపేట, నిన్న మహబూబ్‌నగర్, ఇవాళ ఓయూపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే నెలపాటు హాస్టళ్ల మూసివేతకు నోటీసు ఇచ్చారు. అందులో విద్యుత్, నీటి కొరత గురించి ప్రస్తావించారు. మేం వచ్చాకే మూసేస్తున్నట్లు చెప్పడం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి పరాకాష్ఠ” అని రేవంత్ విమర్శించారు.

## తెలంగాణ టెన్త్ ఫలితాలు: నిర్మల్ ఫస్ట్.. వికారాబాద్ లాస్ట్

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేశారు. ఫలితాల్లో 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. 93.23 శాతం బాలికలు, 89.42 శాతం బాలురు పాసయ్యారు. 99.05 శాతంతో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో..65.10 శాతంతో వికారాబాద్ చివరి స్థానంలో నిలిచాయి. రాష్ట్రంలో 3,927 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు బుర్రా వెంకటేశం తెలిపారు. 8,883 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించినట్లు చెప్పారు.

జూన్ 3 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు

జూన్ 3 నుంచి 14 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెంకటేశం తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు నేటి నుంచి 15 రోజుల పాటు అవకాశం కల్పిస్తున్నామని.. మే 16లోపు ప్రధానోపాధ్యాయుల వద్ద ఫీజు చెల్లించవచ్చన్నారు. రీకౌంటింగ్‌కు రూ.500, రీవెరిఫికేషన్‌కు రూ.1000 చెల్లించాలని వివరించారు. ఫలితాల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఒత్తిడికి గురికావొద్దన్నారు. ఈ పరీక్షల ఫలితాలు జీవితంలో ఒక భాగం మాత్రమేనని.. అవే జీవితం కాదన్నారు. పరీక్షల్లో ఫెయిలైనా జీవితంలో అద్భుతాలు చేసినవారు ఎందరో ఉన్నారని చెప్పారు.

## కాంగ్రెస్ తరుపున ప్రచారానికి వెంకటేశ్ సిద్ధం...

మొదటిపేజీ తరువాయి

అక్షర విజేత తెలంగాణ స్టేట్

హీరో వెంకటేష్ ఇది. ఇందులో భాగంగా... ఖమ్మం కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం ఆయన రంగంలోకి దిగబోతున్నారని సమాచారం. దీంతో కీలకమైన ఖమ్మం లోక్ సభ స్థానంలో ఈ విషయం వైరల్ గా మారింది. ఈ క్రమంలోనే మే 7న ఖమ్మంలో వెంకటేష్ తో ప్రచారం చేసేందుకు షెడ్యూల్ ఫిక్స్ అయినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల నుంచి సమాచారం వస్తోంది! దీంతో అటు కాంగ్రెస్ శ్రేణులతో పాటు వెంకటేష్ అభిమానుల్లోనూ కోలాహలం మొదలైంది. అయితే కాంగ్రెస్ పార్టీ తరుపున ఆయన ప్రచారం కేవలం ఖమ్మం పార్లమెంట్ వరకే ఉంటుందని తెలుస్తోంది. కాగా... హీరో వెంకటేష్ కుమార్తె అశ్రితను రఘురాంరెడ్డి పెద్ద కుమారుడు వినాయక్ రెడ్డి వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సైతం రఘురాం రెడ్డి వియ్యంకుడు అవుతారు. ఈ క్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటికే వియ్యంకుడి గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు. ఈ సమయంలో... విక్టరీ వెంకటేష్ సైతం రఘురాం రెడ్డి కోసం బరిలోకి దిగబోతున్నారని అంటున్నారు. మరి వీరి ప్రచారం అభ్యర్థి రఘురాం రెడ్డికి ఎంత వరకు కలిసి వస్తుందనేది వేచి చూడాలి. ఏది ఏమైనా.. ఎన్నికల ప్రచారం వెంకటేష్ ని చూడటం థ్రిల్లింగ్ విషయమని అంటున్నారు ఫ్యాన్స్!

## ముస్లిం రిజర్వేషన్ వివాదం : ?

మొదటిపేజీ తరువాయి

అక్షర విజేత ఏపీ స్టేట్ బ్యూరో

అంశాలు దాని ఫలితాలూ పర్యవసానాలు ఏవీ చూసుకోకుండా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 27 శాతం ఉండే ఓబీసీ రిజర్వేషన్లలో కూడా చీలిక తెచ్చి ముస్లింలకు ఇవ్వాలని చూసిందని అన్నారు. ఉమ్మడి ఏపీలో తెచ్చిన ముస్లిం రిజర్వేషన్లను హైకోర్టు కొట్టేసిందని ఆయన గుర్తు చేశారు. ఆ మీదట సుప్రీం కోర్టులో సైతం పరిష్కారం దొరకలేదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన మరో మాట అన్నారు. ఒక ముఖ్యమైన వర్గం రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూంటే మతపరమైన రిజర్వేషన్లు ఎలా ఇస్తారని. ఈ విధంగా గుర్తు చేయడం ద్వారా ఆయన బీసీలూ ఓబీసీల మద్దతు కోసం ప్రయత్నం చేస్తున్నారు అదే విధంగా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించడం ద్వారా హిందూత్వకు మరింత ఊతం ఇవ్వాలని చూస్తున్నారు. ఒక ముఖ్యమైన వర్గం రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూంటే మతపరమైన రిజర్వేషన్లు ఎలా ఇస్తారని. ఈ విధంగా గుర్తు చేయడం ద్వారా ఆయన బీసీలూ ఓబీసీల మద్దతు కోసం ప్రయత్నం అదే విధంగా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించడం ద్వారా

# సీఎం రేవంత్‌కు నోటీసులు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

అనుమానం వచ్చిందంటే.. ఖాతా రద్దే

అడ్డగోలుగా చెలరేగిపోతున్న సైబర్ నేరగాళ్లకు ముకుతాడు వేయడంపై భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) దృష్టి పెట్టింది. అనుమానాస్పద ఖాతాలను వెంటనే స్తంభింపజేయాలంటూ అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. అడ్డగోలుగా చెలరేగిపోతున్న సైబర్ నేరగాళ్లకు ముకుతాడు వేయడంపై భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) దృష్టి పెట్టింది. అనుమానాస్పద ఖాతాలను వెంటనే స్తంభింపజేయాలంటూ అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. దాంతో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంకుల్లో ఈ తరహా ఖాతాల రద్దు ప్రక్రియ వేగంగా జరుగుతోంది. మూడు నెలల కాలంలోనే దాదాపు 2.5 లక్షల ఖాతాలు రద్దయ్యాయి.

ఎక్కడో ఉండి..ఇక్కడి ఖాతాలకు..

దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతున్నాయి. నేరగాళ్లు కొత్తకొత్త పద్ధతుల్లో ప్రజలను బురిడీ కొట్టించి రూ.కోట్లు కాజేస్తున్నారు. ఒక్క తెలంగాణలోనే సైబర్ నేరాల వల్ల గత ఆర్థిక సంవత్సరంలో బాధితులు రూ.2 వేల కోట్లు పోగొట్టుకున్నారు. దేశవ్యాప్తంగా లెక్కలేస్తే ఈ మొత్తం రూ.15-20 వేల కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి మోసాలకు పాల్పడుతున్న నేరగాళ్లు కొల్లగొట్టిన సొమ్మును మళ్లించుకునేందుకు అమాయకుల బ్యాంకు ఖాతాలను వినియోగించుకుంటున్నారు. నిరుద్యోగులు, చిరు వ్యాపారులు, రైతు కూలీలకు కమీషన్ ఆశ చూపి..వారి ఖాతాల వివరాలు తీసుకుంటున్నారు. వారితో ఖాతాలు తెరిపించేందుకు స్థానికంగా ఏజెంట్లనూ నియమించుకుంటున్నారు. కొల్లగొట్టిన డబ్బును తొలుత వీరి ఖాతాల్లోకి, అక్కడ నుంచి మరికొన్ని ఖాతాల్లోకి మళ్లించి..తర్వాత ఈ సొమ్మును క్రిప్టోగా మార్చి విదేశాలకు తరలిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి నుంచి కొల్లగొట్టిన రూ.94 లక్షలను తొలుత కేరళలోని ఒక ఖాతాకు, అక్కణ్నుంచి కశ్మీర్ సహా దేశవ్యాప్తంగా ఉన్న అనేక ఖాతాల్లోకి మళ్లించినట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు.

## తెలంగాణ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ శ్రీనివాస్‌రావు, జస్టిస్ రాజేశ్వర్‌రావు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా జస్టిస్ జగ్గన్నగారి శ్రీనివాస్‌రావు, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావులు మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు మొదటి కోర్టు హాలులో వీరిద్దరితో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ప్రమాణం చేయించారు. అంతకుముందు వీరిని శాశ్వత న్యాయమూర్తులుగా నియమిస్తూ జారీ అయిన ఉత్తర్వులను రిజిస్ట్రార్ జనరల్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులతోపాటు అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎ.నరసింహారెడ్డి, అదనపు సొలిసిటర్ జనరల్ పి.నరసింహాశర్మ, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ జి.ప్రవీణ్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.రవీందర్‌రెడ్డిలతోపాటు న్యాయమూర్తుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## 50 మంది రచయిత్రులకు ‘మాతృవందనం’ పురస్కారాలు

అక్షర విజేత తెలంగాణ స్టేట్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో మంగళవారం వర్సిటీలోని ఎన్టీఆర్ కళామందిరంలో ‘మాతృవందనం’ (షష్టిపూర్తి కలాలకు సత్కారం) కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 50 మంది రచయిత్రులకు మాతృవందనం పురస్కారాలు అందజేసి సన్మానించారు. తెలుగువర్సిటీ ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన జరిగిన సభలో జవహర్‌లాల్ నెహ్రూ వాస్తుకళ, లలితకళల విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య కవిత దరియాణిరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా రచయిత్రులను గుర్తించి సత్కరించడం అభినందనీయమని, అమ్మలు ఇళ్లనే కాదూ రచనల ద్వారా సమాజాన్ని సంస్కరించగలరని ఆమె పేర్కొన్నారు. సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. అమ్మను మించిన దైవం లేదన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేశ్, చిత్రవాణి డిప్యూటీ డైరెక్టర్ అయినంపూడి శ్రీలక్ష్మీ, ట్రస్ట్ వ్యవస్థాపకురాలు రాణి నల్లమోతులు పాల్గొన్నారు.

## మద్యం అక్రమాలపై సమగ్ర విచారణ.. అధికారంలోకి రాగానే విషపూరిత బ్రాండ్ల రద్దు

అక్షర విజేత ఏపీ స్టేట్ బ్యూరో

అధికారంలోకి రాగానే విషపూరిత మద్యం బ్రాండ్లను రద్దుచేస్తామని, మద్యం అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెదేపా అధినేత చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో సంపద సృష్టించి పేదలకు పంచుతామని, వైకాపా ప్రభుత్వం అమలు చేసిన రూ.10 ఇచ్చి ప్రజల నుంచి రూ.100 లాక్కునే విధానానికి స్వస్తి పలుకుతామని పేర్కొన్నారు. ‘మ్యానిఫెస్టో రూపకల్పనలో తెదేపా, జనసేనల భాగస్వామ్యం ఉంది. భాజపా సూచనలూ తీసుకున్నాం. ఎన్డీయే జాతీయస్థాయిలో మ్యానిఫెస్టో ప్రకటించింది. రాష్ట్రస్థాయిలో ఎక్కడా వారు భాగస్వాములు కావడం లేదు. కూటమి మ్యానిఫెస్టోకు కేంద్ర సహకారం సంపూర్ణంగా ఉంటుంది. అందుకే భాజపా నేతలు ఇక్కడికి వచ్చారు. మ్యానిఫెస్టోను పూర్తిగా అమలు చేసే బాధ్యతను జనసేన, తెదేపా తీసుకుంటాయి’ అని పేర్కొన్నారు. ఉండవల్లిలోని నివాసంలో మంగళవారం ఆయన ఉమ్మడి మ్యానిఫెస్టోను ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

రూ.13 లక్షల కోట్ల అప్పులు

‘జగన్‌కు పాలన చేతకాదు. కానీ డ్రైవర్ సీట్లో కూర్చోబెట్టారు. ఆయన వాహనాన్ని రివర్స్‌లో తోలుతున్నారు. బుద్ధి ఉన్నవారు ఎవరైనా రివర్స్ టెండరింగ్ చేస్తారా? వైకాపా హయాంలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమైనా వచ్చిందా? అభివృద్ధి జరిగిందా? ఇక ఆదాయం ఎక్కడ నుంచి వస్తుంది? అందుకే అప్పులు చేశారు. ఇప్పుడు ఏమీ చేయలేనని చేతులెత్తేశారు. రూ.2.70 లక్షల కోట్లకు బటన్ నొక్కానంటున్నారు. అమరావతిని కొనసాగించి ఉంటే రూ.3లక్షల కోట్లు వచ్చేవి. దానికి బదులు రూ.13 లక్షల కోట్ల అప్పులు చేశారు. అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, విధ్వంసంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు’ అని మండిపడ్డారు.

భూముల్ని దోచుకునేందుకే.. ఆ యాక్ట్

‘వైకాపా ప్రభుత్వం తెచ్చింది ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కాదు... అది జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్. దీన్ని అడ్డుగా పెట్టుకుని ప్రజల భూములు దోచుకోవాలని చూస్తున్నారు. 40-50 ఏళ్లు కష్టపడి సంపాదించుకొన్న ఆస్తులనూ మెడమీద కత్తిపెట్టి రాయించుకున్నారు. అధికారంలోకి రాగానే ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్‌ను రద్దుచేస్తా’ అని హామీ ఇచ్చారు.

ఊరూరా మంచినీళ్లు దొరకవు కానీ గంజాయి దొరికే పరిస్థితి తెచ్చారు. వందరోజుల్లో గంజాయి, మాదకద్రవ్యాల్ని నియంత్రిస్తాం. ఉచిత ఇసుక విధానం తెస్తాం. విదేశీ విద్యను ప్రారంభించి అందరికీ వర్తింపజేస్తాం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తాం. గ్రామాల నుంచి మండలాలకు, అక్కడి నుంచి జిల్లాలకు, అటు నుంచి పోర్టులు, మార్కెట్లకు రోడ్లు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తాం. ఫుడ్ ప్రాసెసింగ్‌కి అధిక ప్రాధాన్యం ఇస్తాం. రాయితీలు ఇస్తాం. పర్యాటకానికి చాలా అవకాశాలున్నాయి. విద్యుత్తు ఛార్జీలు నియంత్రిస్తాం. అవినీతి అరికడతాం. చెత్తపన్ను రద్దు చేస్తాం. ఇంటి పన్నులనూ సమీక్షిస్తాం. పెట్రోలు, డీజిల్ ధరలు, మద్యం ధరల్ని నియంత్రిస్తాం’ అని పేర్కొన్నారు.

రిజర్వాయర్లే కొట్టుకుపోతున్నాయి

‘సాగునీటి ప్రాజెక్టుల్ని నిర్వీర్యం చేశారు. ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ అధ్వానంగా ఉంది. కాలువలు, డ్రెయిన్లు తవ్వలేదు. రిజర్వాయర్లు కొట్టుకుపోతున్నాయి. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే ఏం చేస్తారో చెప్పలేని నిస్సహాయ స్థితి. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లు మూడుసార్లు కొట్టుకుపోయాయి. పులిచింతల ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయాయి. పోలవరం సహా అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తాం. నదులు అనుసంధానిస్తాం’ అని చంద్రబాబు తెలిపారు. ‘దేవాదాయ ఆస్తుల కబ్జాల్ని అడ్డుకుంటాం’ అని స్పష్టం చేశారు.

యువతలో నైపుణ్య గణన

‘యువతలో నైపుణ్య గణన చేస్తాం. ఇది దేశంలోనే తొలిసారి. ప్రపంచ మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలు అందిస్తాం. చిన్న, మధ్యతరహా, అంకుర పరిశ్రమలకు రూ.10లక్షల వరకు సబ్సిడీ ఇస్తాం. డిజిటల్ లైబ్రరీలను అందుబాటులోకి తీసుకువస్తాం’ అని అన్నారు.

‘ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన 10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలుచేస్తాం. ఇందులో దామాషా ప్రకారం కాపులకు రిజర్వేషన్లు ఇస్తాం. అగ్రవర్ణ పేదలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేస్తాం. బీసీల హత్య కేసులన్నీ తిరగతోడుతాం. నిందితులకు శిక్ష పడేలా చేస్తాం’ అని తెలిపారు.

లక్షలు ఇస్తాం’ అని ప్రకటించారు.




విజేత
బుధవారం మే 1,2024
హైదరాబాద్

# ఎస్ఎస్సి ఫలితాలలో శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ ప్రభంజనం

అక్షర విజేత ఎర్రుపాలెం:
ఎర్రుపాలెం మండల పరిధిలోని మీనవోలు గ్రామం లోని శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం పదవ తరగతి ఫలితాలలో సత్ఫలితాలను సాధించి మండలంలో ప్రథమ స్థానమును కైవసం చేసుకున్నారు. మంగళవారం విడుదల చేసిన పదో తరగతి ఫలితాలలో శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ విద్యార్థులు మొత్తం 51 మంది పరీక్షలు రాయగా 51 మంది నూటికి నూరు శాతం ఉత్తీర్ణులైనట్టు కరస్పాండెంట్ భట్లపెనుమర్తిసూర్యనారాయణ తెలిపారు .వీరిలో పదికి పది జి పీఏ సాధించిన వారు యన్నం జస్వంత్ రెడ్డి (లక్ష్మీపురం) తోట నితిన్ సాత్విక్ (మీనవోలు) ఇండల ప్రథమ ర్యాంక్ సాధించారని ఆ తరువాత తొమ్మిది పాయింట్లు జిపిఏ పైగా 12 మంది విద్యార్థులు విజయ దుందుభి మోగించారని ఆయన అన్నారు.మా విద్యా కుసుమాలు మండల స్థాయిలో అత్యుత్తమ సత్ఫలితాలు సాధించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ తరపున విద్యార్థులకు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభ అభినందనలు తెలియజేశారు స్థానిక కేజీబీవీ పదవ తరగతివిద్యార్థులు 38 మంది హాజరుకాక 34 మంది ఉత్తీర్ణ సాధించినట్లు ఎస్ఓ సరిత ఓ ప్రకటనలో తెలిపారు. ముప్వ కీర్తి 8.7 జిపి(జమలాపురం ) సాధించగా మరో విద్యార్థిని మంద వెన్నెల (పెద్ద గోపవరం) 8.3 జిపిఏ సాధించినట్లు ఆమె తెలిపారు. కస్తూర్బా విద్యార్థునులు




కూడా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలను సాధించగలరని తమ విద్యార్థునులు నిరూపించారని ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ వారికి పాఠశాల నుంచి ఉపాధ్యాయులు సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

# మాజీ సీఎం ఫామ్ హౌస్ కుడి ఎడమ పక్కగ్రామ సర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరిక

## నర్సారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థి కంటే ఒక్క ఓటు అయినా ఎక్కువ తీసుకొస్తా అని అనడం సంతోషంగా ఉంది-నీలం మధు

అక్షర విజేతగజ్వేల్ :-(మార్కుక్ )
కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ మద్దతుగా తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో మార్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కనుకయ్య గౌడ్ సహకారంతో పెద్ద ఎత్తున మాజీ సీఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లి నుండి మండల కేంద్రమైన మార్కుక్ వరకు బైక్ ర్యాలీతో పెద్ద ఎత్తున కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మార్కుక్ మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్ లో మాజీ సీఎం కెసిఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతి,మరియు శివార్ వెంకటాపూర్ తాజా మాజీ సర్పంచ్ మంజుల నర్సింలు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు .దేశంలో పేదల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీ అని గజ్వేల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. నాలుగు నెలలకె కాంగ్రెస్ పాలనలో ఉచిత విద్యుత్తు మరియు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది కాంగ్రెస్ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు మార్కుక్ మండల ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన భూములను అక్రమంగా గుంజుకుని ప్రాజెక్టుల పేరుతో ఫామ్ హౌస్ లో నిర్మించుకుని రైతుల పొట్ట కొట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ తప్ప దోచుకునే పార్టీ కాదని అన్నారు.ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ,ఇందిరాగాంధీ చేసిన సేవలు ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. ఆమె ప్రధానిగా ఉన్న సమయంలోనే మెదక్ ప్రాంతానికి ఇండస్ట్రీలు, కంపెనీలను నెలకొల్పి ఉపాధికి బాటలు వేశారన్నారు. బిఆర్ఎస్,బిజెపి మోసపూరిత మాటలు నమ్మకుండా భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మదును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మండల ప్రజలతో అన్నారు.



బిజెపి, బీఆర్ఎస్ పాలకులు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో నాలుగు మాసాల క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తూ అర్హులైన వారందరికీ పథకాలు అందేలా చూసిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి, సురేందర్ ముదిరాజ్ సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, పాములపర్తి గ్రామ తాజా మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, పాతూరు గ్రామ తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు, వివిధ గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు యూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు బూత్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు మోసపోవద్దు మండల అధ్యక్షులు సాయి రెడ్డి రాం రెడ్డిలి

అక్షర విజేత గజ్వేల్ :(మార్కుక్ )
మర్కుక్ మండల కేంద్రంలోని చేబర్తి గ్రామంలో మెదక్ బిజెపి పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు కు మద్దతుగా మండల బిజెపి అధ్యక్షుడు సాయి రెడ్డి రామ్ రెడ్డి అధ్యక్షతన గ్రామంలో కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మహేష్, గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రం మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక ఇదేనని ఓటర్లను అభ్యర్థి కొనడం కాదు అభ్యర్థిని ఓటర్లు ఎంచుకోవాలన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి మండలంలో చేబర్తి గ్రామంలో నే అధిక ఓట్లు వచ్చాయని, ఈసారి కూడా చేబర్తి గ్రామంలో అధిక ఓట్లు వస్తాయని అన్నారు. మళ్లీ భారతదేశంలో మోడీ ప్రధానిగా కావాలంటే ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని గ్రామ ప్రజలను కోరారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. చేబర్తి గ్రామంలో అధిక ఓట్లు వస్తాయని అన్నారు. మళ్లీ భారతదేశంలో మోడీ ప్రధానిగా కావాలంటే ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని గ్రామ ప్రజలను కోరారు. కాంగ్రెస్



బిఆర్ఎస్ మోసపూరిత వాగ్దానాలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మోర్చా అధ్యక్షులుశ్రీనివాస్, యువ మోర్చ అధ్యక్షులు పంజా మధు,ప్రధాన కార్యదర్శి కొండ బాలకృష్ణ,ఓబీసీ మోర్చ అధ్యక్షులుగోపాల్,బూత్ అధ్యక్షులు శ్రీను,రాజు, ఈశ్వర్, తిరుపతి, కృష్ణ, రామాంజనేయులు, బాబు,అధ్యక్షులు శ్రీను,రాజు, ఈశ్వర్, తిరుపతి, కృష్ణ, రామాంజనేయులు, బాబు, కోశాధికారి, మహేందర్, తదితరులు పాల్గొన్నారు

# గుర్తుతెలియని వృద్ధ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఫౌండేషన్. ఆర్థిక సహకారం అందించిన పృథ్వీరాజ్ గారు.

అక్షర విజేత పటాన్చెరు
నిత్యం సమాజ సేవలో ఉంటున్న %వీణ=% ఫౌండేషన్ వృద్ధుడికి అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలోని కోటక్ మహేంద్ర బ్యాంక్ సమీపంలో యాచకుడు ఉండేవాడు, అతనికి ఆరోగ్యం బాగలేక, అక్కడ పడి ఉన్న అతడిని స్థానికులు సహకారంతో ప్రభుత్వ హాస్పిటల్ లో చఅతనికి ఆరోగ్యం బాగలేక, అక్కడ పడి ఉన్న అతడిని స్థానికులు సహకారంతో ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది. సుమారు 36 రోజులు నుంచి ఆస్పత్రిలో చికిత్స పొంది, మూడు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. ఇతనికి సంబంధించిన వివరాల కోసం పోలీసులు వివిధ పోలీస్ స్టేషనులకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేయగా, అతనికి సంబంధించిన వివరాలు ఏవి తెలియలేదు దీంతో %వీణ=% ఫౌండేషన్ సమాచారం అందించగా మృతదేహానికి అంతక్రియలు %వీణ=% ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అంత్యక్రియలకు నిర్వహించడం జరిగింది. అలాగే అంత్యక్రియలకు %వీణ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజుగారు ఆర్థిక సహకారం అందించడం అలాగే అంత్యక్రియలకు %వీణ=% ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజుగారు ఆర్థిక సహకారం అందించడం జరిగింది.ంది.



# ఉమ్మడి కొండపాకలో పన్నెండుమంది విద్యార్థులకు పది జి పి ఏ



అక్షర విజేత కొండపాక
కొండపాక మండలంలో పదిమంది విద్యార్థులకు పది జి పి ఏ సాధించారు. కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో ఐదుగురికి 10 జీపీఏ పాయింట్ రాగా సెంట్ ఆన్స్ పాఠశాలలో ఐదుగురికి, కొండపాక పాఠశాలలో చదువుతున్న వైష్ణవి,మర్పడగ పాఠశాలలో చదువుతున్న ముబీన్ కు పదికి పది పాయింట్లు సాధించారు.వైష్ణవిని తెలంగాణ జాగృతి నాయకుడు అనంతుల ప్రశాంత్ శాలువాతో సత్కరించి పదివేల రూపాయల నగదు అంద చేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య పాల్గొన్నారు. మర్పడగ విద్యార్థి ముబీన్ ను మర్పడగ క్షేత్ర నిర్వాహకుడు హరనాథ్ శర్మ శాలువాతో సత్కరించారు.పది జీ పి ఏ సాధించిన వారికి వెయ్యి రూపాయలు తొమ్మిది పాయింట్లు సాధించిన ఒక్కొక్కరికి ఐదు వందల చొప్పున అంద చేస్తామన్నారు.కాగా కొండపాక మండలంలో 450 మందికి అందరూ ఉత్తీర్ణత సాధించి వంద శాతం సాధించినట్టు ఎం ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.కుకునూర్ మండలంలో 195 మంది విద్యార్థులకు 194 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపాడు.వంద శాతం సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు.

# పదవ తరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం.... విద్యార్థిని,విద్యార్థులను అభినందించిన ఎజిఎం వల్లీ కుమార్, ప్రిన్సిపల్ దివ్య.




అక్షరవిజేత, శంకర్ పల్లి
నిన్న విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో శంకర్ పల్లి నారాయణ పాఠశాల ప్రభంజనం సృష్టించింది. శంకర్ పల్లి పట్టణ పరిధిలో స్థాపించిన మొదటి సంవత్సరంలోని పదికి పది జీపీఏ సాధించడం కేవలం నారాయణ పాఠశాలకే సాధ్యమని పాఠశాల ఎజిఎం వల్లి కుమార్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ దివ్య పేర్కొన్నారు. 10 జిపిఏ సాధించిన విద్యార్థులను వారు మంగళవారం అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ దివ్య మాట్లాడుతూ తమ పాఠశాల పదవ తరగతి విద్యార్థులలో 9 మంది 10 జిపిఏ, ఐదుగురు విద్యార్థులు 9.8 మరియు 35 మంది విద్యార్థులు 9.0 జిపిఏ సాధించిన విద్యార్థులు ఉన్నారని తెలియజేశారు.తమ పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ,విద్యార్థుల కష్టానికి తగిన ఫలితం లభించిందని ఆమె ఈ సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అభినందన కార్యక్రమంలో హై స్కూల్ డీన్ శ్రీకాంత్, కోఆర్డినేటర్ కనక రాజు,వైస్ ప్రిన్సిపల్ సనోవర్,భాగ్య లక్ష్మి, ఎ ఓ రాజేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బి ఆర్ ఎస్ అభ్యర్థి జ్ఞానేశ్వర్ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం... సబిత ఇంద్రారెడ్డి. ఎంపీపీ ధర్మన్నగారి గోవర్ధన్ రెడ్డి



అక్షరవిజేత, శంకర్ పల్లి
చేవెళ్ల ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం శంకర్ పల్లి లో బీఆర్ఎస్ మండల, మున్సిపల్ కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి కార్యకర్త పనిచేసి చేవెళ్ల ఎంపీ స్థానాన్ని బహుమతిగా ఇవ్వాలని సూచించారు. పార్టీ కష్టాల్లో ఉన్న సమయంలో కొందరు నాయకులు పార్టీ మారినా.. కార్యకర్తలు మనోధైర్యం కోల్పోకుండా పనిచేయాలని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తయారు చేశారని చెప్పారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతుల పంటలు ఎండిపోతున్నా.. పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్దశంకరంపేట్ మండలంలోని రామోజీ పల్లి గ్రామానికి చెందిన పిఏసిఎస్ డరెక్టర్ ప్రభాకర్ పటేల్ మాజీ ఎంపీపీ రాజు ఆధ్వర్యంలో సుమారు 20 కుటుంబాలతో శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి సమక్షంలో నేడు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది కార్యక్రమంలో నారాయణ్ గౌడ్ , సంగమేశ్వర్ సెట్ , మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి పటేల్ , మాజీ ఎంపీటీసీ సుభాష్ గౌడ్ , మాజీ సర్పంచ్ అశోక్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల పరిధిలోని గ్రామాలు పర్యటించిన: జూపల్లి అరుణ్ బాబు

అక్షరవిజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించిన జూపల్లి అరుణ్ బాబు, మరియు గూడెం గ్రామంలో పర్యటించిన మన రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక సాంస్కృతిక క్రీడల శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ బాబు కాంగ్రెస్ యువ నాయకులు కొత్త కళ్యాణ్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర యాదవ్,నూతనంగా కట్టిన జమ్మలమ్మ గుడిని సందర్శించారు.అలాగే ఇటీవలే అనారోగ్య కారణాలతో అకాల మరణం చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోవింద్ యాదవ్ మరణించడం జరిగింది.వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధర్యం కలిగించి పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు అలాగే అనారోగ్య కారణాలతో బాధపడుతున్న సిహెచ్ రాములయ్య యాదవ్ ను పరామర్శించి వారికి మనోధార్యాన్ని కలిపించి వారికి పార్టీ తరఫున అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు.అలాగే కురుమయ్య అన్న ఆరోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసి అక్కడికి వెళ్లి పరామర్శించారు.వారికి కూడా ఆర్థిక సహాయం ఇచ్చి పార్టీ తరపు నుంచి అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో గూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని గెలిపించాలి

### చేవెళ్ల గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం వికారాబాద్ మున్సిపల్ లో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మన నాయకుడు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వికారాబాద్ మున్సిపల్ లో వార్డు నెంబర్ 04(శివారెడ్డి పేట్ ) వార్డు నెంబర్ 05(కొత్రే పల్లి)లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా మున్సిపల్ చైర్పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, గత పార్లమెంట్ ఎన్నికల్లో వికారాబాద్ నుండి దాదాపు 23 వేలు మెజారిటీ ఇచ్చామనీ, ఈసారి 50 వేలు మెజారిటీ ఇస్తామని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లాంటి డైనమిక్ లీడర్ ఆధ్వర్యంలో పని చేయడం సంతోషంగా ఉందనీ అన్నారు. ప్రజల్లో మమేకమై, పేదల పాలిట పెన్నిధి గా నిలిచినా గడ్డం రంజిత్ రెడ్డి కి ప్రజల్లో మంచి అభిమానం ఉంది అని వారు భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అని దీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంత్ రెడ్డి, కౌన్సిలర్ మురళి, వేణుగోపాల్ రెడ్డి, ఆసిఫ్, చేగుల్లపల్లి రమేష్ కుమార్,చాపల శ్రీనివాస్ ముదిరాజ్, ముత్తాహర్ షరీఫ్,





అశోక్, జిలాని, యాదగిరి, మధుకర్, జంగయ్య, రాజు, మల్లికార్జున గౌడ్, శివానంద్, పల్లవి, అర్చన, దేవి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పరశురాం నాయక్, నరేంద్రనాయక్, ముస్తఫా, నవీన్, ప్రవీణ్, మల్లేశం, కావలి రమేష్, కావలి వసంత కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐదు నెలలు గడుస్తున్న అందని సఫాయి కార్మికుల వేతనం డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



అక్షర విజేత గజ్వేల్ :
తెల్లారకముందు లెచి చెత్తనంత సేకరించి, మురుగు కాల్వలను శుభ్రం చేస్తే నెల నెల వేతనాలందక నరకయాతన పడుతున్న సఫాయి కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని మంగళవారం నాడు వర్గల్ మండలం అవుసులొని పల్లె కి వెళ్ళిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలను అద్దం లాగా శుద్దిచేసి కాలికిమట్టి అంటకుండా రొడ్డులను శుభ్రం చేస్తే నెల నెల ప్రభుత్వ ఉద్యోగులకు పస్ట్ తారిఖ్ నాడు జీతాలిస్తున్న ప్రభుత్వం సఫాయి కార్మికుల వేతనాలు ఐదు నెలలు గా అగిపొవడం దారుణమన్నారు. ఒక్క రోజు కుడా సెలవు తిసుకొకుండా రాత్రింబవళ్ళు పనిచేసే సఫాయి కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

## మే డే సంబరాలను విజయవంతం చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న

అక్షర విజేత మరిపెడ:-
ప్రపంచ కార్మికుల దినోత్సవం 138వ మే డే ఉత్సవాలను అంగన్వాడి ఉద్యోగులు, మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ కార్మికులు, కర్షకులు, మహిళలు, ప్రభుత్వ, ప్రవేట్ కార్మిక సంఘాల ఉద్యోగులు ఆటో కార్మికులు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు , తదితర కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున హాజరై బుధవారం జరిగే మేడే సంబరాలలో పాల్గొనాలని సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న , బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ మండల అధ్యక్షులు కొండ ఉప్పలయ్య లు పిలుపునిచ్చారు. మంగళవారం వారు మాట్లాడుతూ. సిపిఎం-సిఐటియు ఆధ్వర్యంలో మండలంలోని 36 గ్రామాలలో మున్సిపాలిటీలో 10 సెంటర్లలో కార్మిక జెండాలు ఎగరవేయనున్నట్లు వారు తెలిపారు. 13 రోజులలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ప్రపంచ కార్మిక దినోత్సవం దాని యొక్క ప్రత్యేకతను గుర్తించి ఎన్నికల కమిషన్ మేడే ఉత్సవాలకు అనుమతులు ఇవ్వడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. వారు ఆదేశాల మేరకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కార్మికులు స్వచ్ఛందంగా తరలివచ్చి వారి వారి గద్దెల వద్ద జెండా ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. కార్మిక ప్రదర్శన అనంతరం సభ ఉంటుందని వారు తెలిపారు. కావున కార్మిక సోదరులు ప్రతి ఒక్కరూ మేడే కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.



అక్షర విజేత, కొండ మల్లేపల్లి.
రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని డీఎస్ఓ వెంకటేశ్వర్లు సూచించారు. చిన్న అడిశర్ల పల్లి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లుతనికి చేశారు. ఈ సందర్భంగా రైతులు తెచ్చిన ధాన్యాన్ని సాధ్యమైనంత తొందరగా కొనుగోలు చేయాలని కొనుగోలుచేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు పంపాలని సూచించారు.ఎండలు తీవ్రంగా ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్ కేంద్ర నిర్వాహకులు తిరుపతిరెడ్డి, పాపిరెడ్డి తదితరులున్నారు.

## రాజన్న ఆలయ ఉద్యోగి కే రాజశేఖర్ పదవి విరమణ

అక్షర విజేత వేములవాడ
వివిధ హోదాలో పని చేసుకుంటూ పర్యవేక్షణ గా పనిచేసేన కే. రాజశేఖర్ ఈరోజు పదవి విరమణ గావించారు,ఈ సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు ఏఈఓ ప్రతాప నవీన్ పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్ ,వరి నర్సయ్య ,అరుణ్ ,నాగుల మహేష్ ఎడ్ల శివ సాయి ,తదితరులు పాల్గొన్నారు.





## బిజెపి నాయకుల ఇంటింటి ప్రచారం

**కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించండి బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించాలని బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానంద రెడ్డి అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతు గా బీజేపీ ధారూర్ మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో మండలం లోని నాగసాన్ పల్లి, తరిగోపుల గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా వివేకానంద రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి నీతి నిజాయితీపడదని ఆయనను ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని దేశంలో మోడీ ప్రభుత్వం రావాలంటే అందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు పాండు గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి నవభారత్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్, అనిల్ గౌడ్, గిరి గౌడ్, ప్రసాద్ గౌడ్, కృష్ణ, ప్రశాంత్, నరసింహారెడ్డి, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కత్తి చిన్న బాలస్వామి మృతదేహానికి నివాళు లర్పించిన: జంగ బిచుపల్లి యాదవ్



అక్షరవిజేత చిన్నంబావి
చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామానికి చెందిన కత్తి చిన్న బాలస్వామి అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా బీచుపల్లి యాదవ్ వారి ఇంటి దగ్గరకు వెళ్ళి కత్తి చిన్న బాలస్వామి మృతదేహానికి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెబుతూ దహన సంస్కారాల కోసం మంత్రివర్యులు జూపల్లి గారి సహకారంతో 5000/-(అయిదు వేల రూపాయలు)లను కుటుంబ సభ్యులకు అందజేసిన జంగ బిచుపల్లి యాదవ్,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,జంగ బిచుపల్లి యాదవ్,బడికెల బాలు యాదవ్,వడ్డెమాన్ బిచ్చన్న,తగరం పెద్ద లక్ష్మ య్య,తగరం కల్లు శ్రీను,వడ్డెమాన్ కురుమయ్య,కత్తి వెంకటస్వామి,వడ్డెమాన్ బాలస్వామి,కత్తి రాధాకృష్ణ,కత్తి శంకర్,గంధం వెంకటేష్,కత్తి పవన,కత్తి నాగస్వామి,వడ్డెమాన్ రాముడు,కత్తి రోబోనరసింహ తదితరులు నివాళులర్పించారు.

## నేటి నుండి ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**తాండూరు పట్టణం నంబర్ వన్ పాఠశాలల్లో శిక్షణా తరగతులు**

**చేవెళ్ల పార్లమెంట్ ఆర్డీవో ఎం. శ్రీనివాసరావు**





అక్షర విజేత, తాండూర్
తాండూరు పట్టణంలో నేటి నుండి ఎన్నికల సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలిమే 1 నుండి మే 6 వరకు సాయిపూర్ నంబర్ వన్ పాఠశాలలో పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించబోయే ప్రిసైడింగ్ అధికారులకు , సహాయ ప్రిసైడింగ్ అధికారులకు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించ బడును .
ఈ సందర్భంగా ఆర్.డి.ఓ ఎం, శ్రీనివాసరావు మంగళవారం మాట్లాడుతూ - పార్లమెంటు ఎన్నికలలో తాండూరు అసెంబ్లీ సెగ్మెంట్ కు పివో, ఏపీవో, వో పీవో,లు 1276 మంది కేటాయించబడినారు . 277 పోలింగ్ స్టేషనులకు గాను వీరు

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

అక్షర విజేత రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ పట్టణంలోని ఆల్ఫొన్సా కాన్వెంట్ హై స్కూల్ నందు సమీక్ష ఆర్ట్స్ అకాడమీ వారిచే మంగళవారం క్రైస్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ బినోయ్ మాథ్యూ, అల్ఫోన్సా కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ జీనరోస్,సిస్టర్ బ్లేస్సి, చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి సమ్మర్ క్యాంపును ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఈవెంట్ ఫౌండర్ ఎర్రవెల్లి మెర్సీ రాణి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశం పిల్లలు చదువుతో పాటు వారిలో ఎటువంటి స్కిల్స్ టాలెంట్స్ ఉన్నాయో వాటిని బయటకు తీయడం కోసం పిల్లలు కేవలం మొబైల్ కే పరిమితం కాకుండా ఇటువంటి ఆక్టివిటీస్ లో పార్టిసిపేట్ చేయడం కోసం ఈ సమ్మర్ క్యాంప్ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. సమ్మర్ క్యాంప్ లో యోగ, కూచిపూడి డాన్స్, అడ్వాన్స్ ఆసనాస్, భరతనాట్యం, కర్రసాము, ఫోక్ డ్యాన్స్, కరాటే మార్షల్ ఆర్ట్స్, వెస్ట్రన్ బ్రేక్ డాన్స్, జుంబా డ్యాన్స్, అధర్ స్టేట్ డ్యాన్సులు, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి క్లాసెస్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంప్ 3 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాలలోపు పిల్లలందరికీ నేర్పించడం జరుగుతుందని అన్నారు. పట్టణంలోని ప్రతి ఒక్క చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపు ఈరోజు నుండి 30 రోజుల పాటు ఉదయం 5:30 నుండి 8:30 నిమిషాల వరకు, సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా అల్ఫోన్సా కాన్వెంట్ హై స్కూల్ యాజమాన్యనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా ఇటువంటి ఆక్టివిటీస్ కి పిల్లల తల్లిదండ్రులు సపోర్ట్ చేయడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ అనంతరం పిల్లలందరికీ మెమంటోస్, సర్టిఫికెట్స్ ఇవ్వడం



జరుగుతుందని అన్నారు. సమ్మర్ క్యాంపు ప్రతి ఒక్క స్కూల్ పిల్లలు వినియోగించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రైస్ట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ బినోయ్ మాథ్యూ, అల్ఫోన్సా కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ జీనరోస్, ప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ బ్లేస్సి, కూచిపూడి మాస్టర్ డాక్టర్ ఎండి మోహినిద్దీన్, యోగ కర్రసాము మాస్టర్ రాహుల్, వెస్ట్రన్ బ్రేక్ మాస్టర్ డి ఎస్ దుర్గా, కరాటే మార్షల్ ఆర్ట్ మాస్టర్స్ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఎంపీ స్థానం నుండి పార్టీ మారిన వ్యక్తి పై ప్రజల్లో నమ్మకం కోల్పోయిన చేవెళ్ల గడ్డపై రంజిత్ రెడ్డికి ఏ నమ్మకం పై ఓటు వేసి గెలిపిస్తారు

**కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ అమలు చేయని అసమర్థత పాలన**

**కారు గుర్తుకు ఓటేసి మోసపూరిత పాలన సరిదిద్దుకుందాం**

అక్షర విజేత, తాండూర్
తాండూరు నియోజకవర్గం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బషీరాబాద్ మండలం మంగళవారం గ్రామాలలో పర్యటించారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ
రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద కాదు నీ కుటుంబ సభ్యులపై ఒట్టు పెట్టి చెప్పు ఆగస్టు 15న రుణమాఫీ చేస్తా అని..
గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను రుణమాఫీ పై రైతులు నిలదీయాలి..
గ్యారెంటీల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ ను కర్రకాల్చి వాత పెట్టాలి..
వచ్చే సీజన్ నుంచి రైతుబంధును కూడా నిలిపివేసే ప్రమాదం పొంచి ఉంది..
మరోసారి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి పొరపాటును సరిదిద్దుకుందాం..
బిజేపికి ఓటు వేస్తే గ్రామాలకు, రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదు..
రెండు దఫాలుగా ఎంపీలుగా ఉన్న వ్యక్తులు తాండూరుకు ఏం చేశారో చెప్పాలి..
ఎన్నికలు రాగానే కొండా సూటుబూటు మార్చి పంచకట్టుతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడు..
ఎన్నికలు అయిపోగానే మల్లా ఐదేళ్ళు మీకు కనిపించడు..
బీఆర్ఎస్ మీకు అండగా ఉంటుంది, ప్రజలతో ఉంటుంది..
-పైలెట్ రోహిత్ రెడ్డి





ార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పైలెట్ రోహిత్ రెడ్డి గారు ఈరోజు బషీరాబాద్ మండలం నవల్గా మరియు కాసింపూర్ గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు..

## మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) మద్దతు కోరిన కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, నిర్మల జగ్గారెడ్డి

## సిపిఎం జిల్లా కార్యాలయం కేవల్ కిషన్ భవన్ లో సిపిఎం నేతలతో సమావేశం





అక్షర విజేత :-
మెదక్ లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు టీఎస్ఐడిసీ ఛైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి నేడు సంగారెడ్డి సిపిఎం జిల్లా కార్యాలయం కేవల్ కిషన్ భవన్‌లో సిపిఎం జిల్లా నాయకులను కలిసి మెదక్ పార్లమెంటులో తన గెలుపు కోసం ఇండియా బ్లాక్ భాగస్వామ్య పక్షానికి మద్దతు ఇవ్వాలని నీలం మధు కోరారు. కార్యాలయానికి వచ్చిన సంధర్భంగా వారిని ఆహ్వానించారు.. పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, అఫీస్ కార్యదర్శి కృష్ణ పార్టి నాయకులు కార్యకర్తలు ఉన్నారు
ఈ సందర్భంగా జయారాజు మాట్లాడుతూ మెదక్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు తమ పార్టీ శ్రేణులకు సూచిస్తామని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నియంతృత్వ పోకడలను అవలంభిస్తోందని, “నియంతృత్వ, కార్పొరేట్ అనుకూల మరియు పేద వ్యతిరేక” పాలన నుండి బయటపడటానికి బిజెపిని ఓడించడం తప్పనిసరి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిపి జూలకంటి ఆంజనేయులు, కౌన్సిలర్ నాగరాజు, రుద్రారం మాజీ సర్పంచ్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.సందర్భంగా జయారాజు మాట్లాడుతూ మెదక్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు తమ పార్టీ శ్రేణులకు సూచిస్తామని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నియంతృత్వ పోకడలను అవలంభిస్తోందని, “నియంతృత్వ, కార్పొరేట్ అనుకూల మరియు పేద వ్యతిరేక” పాలన నుండి బయటపడటానికి బిజెపిని ఓడించడం తప్పనిసరి అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిపి జూలకంటి ఆంజనేయులు, కౌన్సిలర్ నాగరాజు, రుద్రారం మాజీ సర్పంచ్ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.




## పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు



అక్షరవిజేత మహబూబాబాద్

నాలుగు దశాబ్దాల కాలం పాటు పోలీసు శాఖలో విధులు నిర్వహించిన శాంతి భద్రతలు పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించి పదవి విరమణ పోందుతున్న పోలీస్ అధికారులు సేవలు నేటి తరం పోలీసులు మరువద్దని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ తెలియజేసారు.పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఆర్ఎస్ఐ టి బుచ్చి రాములు ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ పోందిన పోలీస్ అధికారి ప్రస్తుత స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పి మాట్లాడుతూ క్లిష్ట సమయాల్లో తమ కుటుంబాలకు దూరంగా వుంటూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించిన అలనాటి పోలీస్ అధికారులు నేటి తరం పోలీస్ అధికారులకు అదర్శంగా నిలుస్తారని,పదవీ విరమణ పోందిన తరువాత కూడా సమాజం నుండి గౌరవాన్ని పోందేవారు కేవలం పోలీస్ అధికారులు  మాత్రమే నని,పదవీ విరమణ అనంతరం పోలీస్ అధికారులు తప్పని సరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ కనబరచాలని,నిరంతరం వ్యాయము,యోగా సాధన చేయాలని,పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక లబ్దిని ప్రణాళిక బద్దంగా పోదుపు చేసుకోంటూ కుటుంబ సభ్యులతో సంతోష కరమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ తెలియజేసారు.ఈ కార్యక్రమములో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య,ఏఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్,ఆర్ఐ లు అనిల్ కుమార్,భాస్కర్, సోములు,సాంబ శివరావు సిబ్బంది పాల్గోన్నారు.

## పోగిట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత



అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి

కాగజ్ నగర్ పట్టణానికి చెందిన విజయ అనే మహిళ తన రియల్ మీ మొబైల్ ని ఇటీవల పోగిట్టుకుని ఈస్గా0 పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్ఐ రమన్ కుమార్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ట్రెస్ చేసి మంగళవారం బాదితురాలికి అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందనిఎస్ఐ రమన్ కుమార్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ట్రెస్ చేసి మంగళవారం బాదితురాలికి అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మొబైల్ పోయినా లేదా దొంగిలించబడినా వెంటనే సిఈఐఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని
తైటలిపారు..

## దేవరకొండలో మే 1 నుంచి ఉచిత సమ్మర్ క్యాంపులు.



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ భవనంలో మే 1 నుంచి ఉచిత సమ్మర్ క్యాంపులు నిర్వహించ బడుతున్నది. డాన్స్, కరాటి, పాలిటెక్నిక్ కోచింగ్ నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు ఎన్విటి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఇక్కడ నేర్చుకున్న విద్యార్థి, విద్యార్థినిలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వెళ్లడం గెలుపొందడం  ఎన్నో విషయాలు సాధించినట్లు తెలిపారు

# డంపింగ్ యార్డ్ పొగతో ప్రజల ప్రాణాలకు ముప్పు

**-శాశ్వత పరిష్కారం చూపాలంటున్న వికారాబాద్ ప్రజలు**

**-రోగాల బారిన పడుతున్న వికారాబాద్ ప్రాంత ప్రజలు**

**-మధు కాలనీ, కోర్టు ముందు, ఎస్ ఏ పి కళాశాల గ్రౌండ్ లో ఉదయం పూట డంపింగ్ యార్డ్ పొగ**

**-ప్రజల ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అంటున్న మేధావులు**

**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గోధుమగుడ రోడ్డులో ఉన్న డంపింగ్ యార్డ్ పొగ వలన వికారాబాద్ ప్రాంత ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందని వికారాబాద్ ప్రాంత ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. వికారాబాద్ మున్సిపల్ లో ఉన్న డంపింగ్ యార్డ్ వలన వస్తున్న పొగ రాకుండా శాశ్విత పరిష్కారం చూపాలని వికారాబాద్ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. డంపింగ్ యార్డ్ పొగ వలన ప్రజలు అనారోగ్యానికి గురికావాల్సిన పరిస్థితి దాపురించింది. డంపింగ్ యార్డ్ పొగతో ఊపిరాడక వికారాబాద్ ప్రాంత ప్రజలు అవస్థలకు గురవుతున్నారు. వికారాబాద్ పట్టణంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ముఖ్య ఉద్దేశంతో వికారాబాద్ పట్టణంలోని బ్లాక్ గ్రౌండ్, ఎస్ ఎ పి కళాశాలలో ఉన్న గ్రౌండ్లో నిత్యం వాకింగ్ చేస్తూ ఉంటారు. డంపింగ్ యార్డ్ పొగ ఉదయం సమయంలోబ్లాక్ గ్రౌండ్, ఎస్ ఎ పి గ్రౌండ్ లోకి రావడంతో వాకింగ్ చేసే వ్యక్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా వికారాబాద్ పట్టణంలోని మధు కాలనీ, కోర్టు ముందు ఉన్న ఇండ్లలోకి, బ్లాక్ గ్రౌండ్ లోకి, ఎస్ ఏ పి గ్రౌండ్ లోకి డంపింగ్ యార్డ్ పొగ నిత్యం వస్తుంది. మనకు తెలియకుండానే వికారాబాద్ పట్టణంలోని కాలనీలలోకి డంపింగ్ యార్డ్ పొగా వస్తుంది. అస్తమా, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులకు, చిన్నపిల్లలకు, డంపింగ్ యార్డ్ పొగతో ప్రాణాలకే ముప్పు ఉందని మేధావులు అంటున్నారు. మున్సిపల్ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు ప్రజల ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అని వికారాబాద్ ప్రాంత ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ పొగతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని మేధావులు కోరుకుంటున్నారు.

# టీ ఎస్ ఆర్ టీ సి మధిర డిపో సహాయ కంట్రోలర్ చిన్నం శ్రీనివాసరావు పదవీ విరమణ ఘనంగా నిర్వహించారు

అక్షర విజేత, మధిర

ప్రతిరోజు లేచింది మొదలు ఉరుకుల పరుగులతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించే ఉద్యోగస్తుడు పదవీ విరమణ చెందిన తర్వాతనే భార్యా పిల్లలతో సంతోషకరమైన జీవితాన్ని కొనసాగిస్తారని, ఆనందకరమైన జీవితాన్ని అనుభవించడం అప్పటినుండే ప్రారంభమవుతుందని   కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాలకోటేశ్వరరావు పేర్కొన్నారు. వాకర్స్ క్లబ్ సంయుక్త కార్యదర్శి, మధిర  ఆర్ టీ సి డిపోలో సహాయ కంట్రోలర్ గా పనిచేస్తున్న చిన్నం శ్రీనివాసరావు పదవీ విరమణ వేడుక, డిపో మేనేజర్ డి.శంకరరావు ఆధ్వర్యంలో  మధిర డిపోలో  నిర్వహించారు . ఈసందర్భంగా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బాలకోటేశ్వరరావు, సభ్యులు క్లబ్ తరపున చిన్నం శ్రీనివాసరావు దంపతులను నూతన వస్త్రాలతో, దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షుడు వేమూరి సునీల్, క్లబ్ బాధ్యులు టీ వి రెడ్డి, ఎర్రి వీరయ్య, అబ్బూరి రాజు మాట్లాడుతూ, సౌమ్యుడు, స్నేహశీలి, విధినిర్వహణలో అంకితభావంతో  పనిచేసి, ఉత్తమ చోదకుడిగా ఆర్ టీ సి అధికారుల నుండి పలు అవార్డులు, ప్రశంసలు పొందిన శ్రీనివాసరావు వాకర్స్ క్లబ్ సభ్యునిగా వుండటం గర్వకారణమని తెలుపుతూ ఆయన భావి జీవితం సుఖ సంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు.పదవీ విరమణ పొందిన చిన్నం శ్రీనివాసరావు పై, స్వయంగా రాసిన సన్మాన పత్రాన్ని న్యాయవాది చావలి రామరాజు చదవి వినిపించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి పరాంకుశం శ్రీనివాసరావు, కోశాధికారి కాజా శ్రీనివాసరావు, వాకర్స్ సభ్యులు నంబూరి శ్రీహరి, డోకుపర్తి సత్యంబాబు, తోలపు రాంబాబు, మేడిశెట్టి రమేష్, రాయపూడి నాగభూషణం, అమరా నాగేశ్వరరావు,చండ్యాల కోటేశ్వరరావు, చేడే రామకోటేశ్వరరావు, వంగూరి గోపి, అప్పన లక్ష్మీ నారాయణ, కన్నెధార చంద్రశేఖర్, నేరెళ్ల శ్రీనివాసరావు, గొండేల మురళి, నాళ్ల నారాయణ, రంగిసెట్టి శ్రీనివాసరావు, కుడుదుల వెంకన్న, కోనా జగదీష్, తమ్మవరపు శ్రీనివాసరావు, కలవారి బ్రహ్మం, మేడిశెట్టి కేశవరావు, చిత్రపు రమణ మధిర డిపో ట్రాఫిక్ ఇన్ ఛార్జ్ డీసీఎన్ రెడ్డి తదితరులు పాల్గొని, చిన్నం శ్రీనివాసరావుకు అభినందనలు తెలిపారు.







# ఓటమిని ముందే ఊహించిన రంజిత్ రెడ్డి

**-రంజిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండిస్తుంది**

**-తప్పుడు వీడియోలు సృష్టించి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**-కన్నతల్లి లాంటి బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటు**

**-ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 3వ స్థానం**

**-భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ధారూర్ మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందనీ భారతీయ జనతా పార్టీ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేందర్ గౌడ్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ,ఓటమిని ముందే ఊహించిన రంజిత్ రెడ్డి సోయి తప్పి మాట్లాడుతున్నాడనీ ఘాటుగా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి వైపు దూసుకెళ్తుంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ ఏడు దశాబ్దాల వెనుకకు తీసుకెళ్లాలని ప్రయత్నం చేస్తుందనీ అన్నారు. దేశంలోని ప్రతి పౌరునికి 15 లక్షలు ఇస్తానని మోడీ ఎక్కడ ప్రస్తావించలేదనీ, ఒకవేళ ఆధారాలు ఉంటే ఆయన తరపున కార్యకర్తలు చూపించాలనీ అన్నారు.  నల్లధనం మొత్తం వెలికి తీస్తే దేశంలోని ప్రతి పౌరునికి 15 లక్షలు వచ్చేటంత డబ్బు బ్లాక్ మనీ గా ఉందని మోడీ ప్రస్తావించారనీ అన్నారు. తప్పుడు వీడియోలు సృష్టించి ప్రజల్లో గంధరగోళం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారనీ అన్నారు. ప్రజలు దేశంలో జరిగే ప్రతి విషయాన్ని గమనిస్తున్నారనీ, కాంగ్రెస్ పార్టీ స్కాంగ్రెస్ పార్టీగా మారిందనీ ఘాటుగా స్పందించారు.దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చమురుపై అరబ్ దేశాల్లో లక్షల కోట్లలో చేసిన అప్పును మోడీ ప్రభుత్వం తీర్చిందనీ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారునికి చేరుతున్నాయనీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గత ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే ఓటమికి శతవిధాలుగా ప్రయత్నించి అనేక విమర్శలు చేసి ఆ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేశారనీ పేర్కొన్నారు. నిజంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు చిత్తశుద్ధి ఉంటే రంజిత్ రెడ్డి కోసం పనిచేయరనీ, రాజకీయ పబ్బం గడుపుకోవడానికి ఆయన చేసిన కుంభకోణాల నుండి భయపడి బయటపడడానికి మాత్రమే కన్నతల్లి లాంటి పార్టీని వదిలి కాంగ్రెస్ లో రంజిత్ రెడ్డి చేరారనీ అన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎలాంటి మచ్చలేని మనిషి అని చేవెళ్ల ప్రజల కోసం అనేక సమస్యలపై లోక్సభలో పోరాడిన వ్యక్తికి ప్రచారంలో ప్రజలు నీరాజనాలు అందిస్తున్నారనీ అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మూడో స్థానం తప్పదనీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం మే 1,2024
హైదరాబాద్

## స్థానికుడైన ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అనుకూలంగా రహస్య తీర్మానం చేసుకుంటున్న వివిధ గ్రామానికి చెందిన ప్రజలు



అక్షర విజేత:అచ్చంపేట
నాగర్ కర్నూలు జిల్లా టిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇటీవల కాలంలో జనాలలలో గుండెల్లో నాటకపోతున్న ఈ అభ్యర్థి ఈసారి నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్ గెలుపు ఖాయం అంటున్నా వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుం టున్నట్లు సమాచారం.వివరాలకు వెళ్తే ఇతను చేసిన మంచి పనులే ఇవాళ గెలుపుకు దారితీసినయనే వార్తలు వినిపిస్తున్నాయి.దళిత సామాజిక వర్గంలో జన్మించి తన చిన్నతనం నుంచి ఎన్నో కష్టాలు పడి తన కలగన్న లక్ష్యం కోసం రాత్రి పగలు కష్టపడి గోల్డ్ మెడల్ ప్రపంచ ప్రఖ్యత హార్వేర్ యూనివర్సిటీ అమెరికాలో మాస్టర్ పబ్లిక్ అడ్మినీస్ రేషన్ చదివి ఐ పీ ఎస్ అధికారిగా విజయం సాధించారు.ఇతని వయసు 56 సంవత్సరాలలో,26 సంవత్సరాలు అత్యున్నతమైన ఐ పి ఎస్ ప్రభుత్వ సర్వీసులో సేవలు,హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ గా మరియు జాయింట్ కమిషనర్ గా మరియు కరీంనగర్ అనంతపూర్ జిల్లాలో ఎస్పీగా పనిచేసిన ఇతను. గురుకులాల కార్యదర్శిగా దాదాపు 10 లక్షల మంది నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించెల కృషి చేసి ఇంజనీర్ల గా పైలెట్ గా లాయర్లుగా ఇలా ఎంతోమంది ప్రవీణ్ కుమార్ ని ఆదర్శం తీసుకొని ఈరోజు ప్రయోజకులు అయ్యారు.ఇతను అడిషనల్ డీజీపీగా ఉండి కూడా ఇప్పటికి ఒక సొంత ఇల్లు కూడా కట్టుకోలేదు కిరాయింట్లోనే నివసిస్తూ, తెలంగాణ సమాజం కోసం తన జాబును వదులుకొని ఈ సమాజానికి తన జీవితం అంకితం చేసినటువంటి ప్రవీణ్ కుమార్ ను ఇలాంటి అభ్యర్థిని ఎం పి గా గెలిపించుకుంటే మనకు మేలు జరుగుతుందని మరియు స్థానిక అభ్యర్థి కాబట్టి యావత్ తెలంగాణ రాష్ట్రంలో సామాజిక విషయాలపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకుడు ఆర్ ఎస్ ప్రవీణ్ అని వివిధ గ్రామాల ప్రజలు చర్చించుకుంటున్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన దీక్షలు చేశారాని ఇలాంటి నాయకుడు మనకు ఎం పీ అవుతే మనకు నిరంతరం అందుబాటులో ఉంటూ మన సమస్యలు తీరుస్తారని వివిధ యువకులు గ్రామాల చెందిన ప్రజల నోటా వినిపిస్తున్నయి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా గెలిస్తే ఈ ప్రాంతానికి ఎంతో అభివృద్ధి జరుగుతుందని చాయ్ క్లబ్ల దగ్గర,బస్టాండ్ లలో వివిధ గ్రామాలకు చెందినవారు చర్చించుకున్నట్లు సమాచారం.

## 100 శాతం మార్కులు సాధించిన ఆదర్శ పాఠశాల 10 వ తరగతి విద్యార్థులు



అక్షరవిజేత,దేవరకొండ
తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాల నేరేడుగొమ్ము, 10వ తరగతి పరీక్షా ఫలితాలలో 82/82 మంది ఉత్తీర్ణులు అయి 100 శాతం రిజల్ట్ భాగంగా నమోదు చేసింది. ఇందులో కె. భావన 9.7 జిపిఎస్ సాధించింది కె ల్. రాఖేష్ చౌహాన్ 9.5 జిపిఎ సాదించాడు. ఇంకా ఐ. మానస, టి.పూజ, ఎం. జైపాల్ 9.2 జిపిఏ సాధించగా. టి. అనూష, %×%. అనిల్ 9.0. జీపీఏలు సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా 194 మోడల్ స్కూల్లు ఉండగా అందులో 60 పాఠశాలలు 100 శాతం రిజల్ట్ నమోదు చేశాయి అందులో టి ఎస్ ఎం ఎస్ నేరెడు గొమ్ము పాఠశాల ఉండడము మాకు ఎంతో గర్వ కారణము అని పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత ధనవత్ అన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. మంచి ఫలితాలు సాధించుట లో పాలు పంచుకున్న ఉపాధ్యాయులందరికి ప ప్రత్యేక ధన్యవాదాలు తెలియు చేశారు. విద్యార్థులకు అందరు ఉపాధ్యాయులు అభినందనలు తెలియ జేశారు

## బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి యాట విగ్నేష్ 10 తరగతి పరీక్షల్లో సత్తా .

అక్షరవిజేత కామారెడ్డి బ్యూరో

మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన యాట విగ్నేష్ బీర్కూర్, నర్సిల్లాబాద్ మండలాలకు టాప్ యాంకర్ గా నిలిచారు. చిన్ననాటి నుంచి మధ్యతరగతి కుటుంబానికి చెందిన యాట విగ్నేష్ చదువు పట్ల ఆసక్తి చూపేవారు. ప్రైవేటు విద్యా సంస్థ లో చేర్పించి చదిపించే ఆర్థిక స్తోమత లేక తల్లిదండ్రులు బీర్కూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఉపాధ్యాయులు చెప్పిన ప్రతి విషయాన్ని క్రమశిక్షణతో, ఉంటూ విని పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ చాటారు

# మాయలో పడొద్దు..

## డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి

### సంగారెడ్డి నియోజకవర్గంలో నీలం మధు ఎన్నికల ప్రచారం...

### పెద్దాపూర్ నుండి నిజాంపూర్ వరకు

### బైక్ ర్యాలీ, రోడ్ షో , కార్నర్ మీటింగ్



అక్షర విజేత :-
బిజెపి, బీఆర్ఎస్ నేతల మాయలో పదొద్దని సంగారెడ్డి డిసిసి అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దాపూర్ నుండి నిజాంపూర్ వరకు బైక్ ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు, కాంగ్రెస్ నేత పులి మామిడి రాజుతో కలిసి రోడ్ షోలో పాల్గొన్న ఆమె నిజాంపూర్ కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. గత పదేండ్లు అధికారంలో ఉన్న బిజెపి, బీఆర్ఎస్ పాలకులు పేదల గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలలో మోసం చేసేందుకు మళ్లీ మన ముందుకు వస్తున్నారని విమర్శించారు. పేదల గురించి ఆలోచన చేసే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించారని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఎంపీ అభ్యర్థి నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అభివృద్ధికి సహకరించండి..
ఇంటి అభ్యర్థి నీలం మధు
పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపించి, అభివృద్ధికి సహకరించాలని ఎంపీ అభ్యర్థి నీలం మధు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా నిజాంపూర్ కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అర్హులైన వారికోసం సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేస్తుందన్నారు. మెదక్ పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్న తనను గెలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నేత జయరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు రా%శీ%రెడ్డి, గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందూర్ ను ఓల్డ్ సిటీగా మార్చే కుట్ర అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ఇందూర్ ను ఓల్డ్ సిటీగా మార్చే కుట్ర జరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తాఆరోపించారు.మంగళవారం నగరంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఓటమి భయంతో ఇటలీ కాంగ్రెస్ నాయకులు అధికార బలంతో బోగస్ ఓట్లను సృష్టించి,హైదరాబాద్ ఓల్డ్ సిటీ మాదిరిగా ఇందూర్ ను మార్చే కుట్ర జరుగుతుందని,హైదరాబాద్ లో 5లక్షల బోగస్ ఓట్లు ఉన్నాయని స్వయంగా కాంగ్రెస్ నేత ఫీరోజ్ వ్యాఖ్య చేసినట్లుగా,ఇందుర్ అర్బన్ లో కూడా ఓటమి భయంతో కాంగ్రెస్ అధికార బలంతో బూత్ ల వారిగా వందల సంఖ్యలో మైనారిటీల బోగస్ ఓట్లను సృష్టించిందని, ఉదాహరణకు 8వ డివిజన్ లో నూతనంగా పెరిగిన 280 ఓట్లలో కేవలం 6 హిందువులవి 274 మైనారిటీవి అడ్రస్ ప్రూఫ్ వెరిఫికేషన్ లేకుండా ఇస్తానుసారంగా దొంగ ఓట్లను అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ గెలవాలని చూస్తుందని ఆరోపించారు. ఇందూర్ గడ్డ కాషాయానికి అడ్డా అని, రెండు సార్లు మినిస్టర్ గా సీనియర్ నాయకున్ని ఓడించిన ఘనత ఇందూర్ ప్రజలదని, ఓల్డ్ సిటీగా మారుస్తాం అనుకుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అధికారులు నిద్రమత్తులో ఉన్నారని, ప్రజా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుపోతే ఎలక్షన్ కోడ్ అంటూ తప్పించుకుంటున్నారని, అధికారులు చేసే పని ఇదేనా అని ఏద్దేవా చేసారు. కాంగ్రెస్ వందరోజుల్లో అమలుచ్చేస్తానన్న 6 గ్యారంటీలు, 420 హామీలపై ప్రజలు ప్రశ్నిస్తారని, తిరగపడతారనే భయంతో రిజర్వేషన్లు, రాజ్యాంగం రద్దు అనే దుష్ప్రచారం బిజెపి పైన చేస్తుందని ఆయన ఆరోపించారు. బిజెపి ఎన్నడూ రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పాలేదని, రాజ్యాంగనికి విరుద్ధం అయినా మతపరమైన ముస్లిం రిజర్వేషన్ తొలగిస్తామని చెప్పామే తప్పా, ఖచ్చితంగా ముస్లిం రిజర్వేషన్ తొలగించి ఎస్సి, ఎస్టి, బీసి వర్గాల రిజర్వేషన్ పెంచుతాం అన్నారు. ఇటలీ కాంగ్రెస్ నాయకులు బడుగు, బలహీన వర్గాల పైన కపట ప్రేమ చూపిస్తున్నారని,ఆనాడు బడుగు బలహీన వర్గాల నాయకులు భారత రాజ్యాంగ పితామహుడు డా. బీఆర్ అంబేద్కర్ ఓడగొట్టిందే కాంగ్రెస్ అని,కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను మైనారిటీలను దొచి పెట్టాలని చూస్తుందని అన్నారు. ఇటలీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఈ దేశాన్ని పాకిస్థాన్ కో, ఆఫ్ఘనిస్తాన్ కో అమ్మేయడం ఖాయమని అన్నారు. ఈవిఎం ల టాంపరింగ్ అని రాహుల్ హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని, మరి కర్ణాటక తెలంగాణలో టాంపరింగ్ చేసింది ఎవరని ప్రశ్నించారు. ప్రజలందరు బిజెపితో ఉన్నారని, బిజెపి నాలుగు వందల సీట్లు గెలవడం పక్కా అని పేర్కొన్నారు. అందులో తెలంగాణ నుండి 10 సీట్లు పైగ గెలుస్తున్నామని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, బైకన్ సుధ మధు, ఇల్లందుల మమత ప్రభాకర్, ఇప్పకాయల సుమిత్ర కిషోర్, బీజేపీ నాయకులు బద్దం కిషన్, ఆనంద్, పవన్ ముందడ, శేఖర్, వెంకటరమణ, ముక్తార్ సింగ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దుంకుడు పెంచిన బిజెపి



అక్షర విజేత పెబ్బేర్
నేడు 3వ వార్డు,పెబ్బేరు మున్సిపాలిటీ 5వ వార్డ్ ,మరియు 6వ వార్డ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పెబ్బేరు టౌన్ లోబిజెపి కార్యకర్తలు భారీ ఎత్తున ప్రచారం చేసి ఓటర్లకు ప్రభుత్వం చేసిన పనులుచెప్పడం ఈ ప్రచారంలో పార్టీ కార్యకర్తలుమరియు సీనియర్ నాయకులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ తరపున నేడు పెబ్బేరు మున్సిపల్ 5వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఈనెల 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని నరేంద్ర మోదీని అఖండతో మెజార్టీతో గెలిపించిఆశీర్వదించవలసిందిగా కోరడం జరిగింది

## నేటినుంచి దుద్దెడలో ఫుట్బాల్ వేసవి శిక్షణ శిబిరం



అక్షర విజేత కొండపాక
వేసవి కాలంలో పిల్లలకు మానసికోల్లాసం, గ్రామీణ క్రీడాకారులలో క్రీడల పట్ల ఆసక్తితో పెంపోందిచుటకు జిల్లా క్రీడలు, యువజన శాఖ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిభిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఫుట్బాల్ క్రీడలో నైపుణ్యం పెంపొందించేందుకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని దుద్దెడ గ్రామంలో శిక్షణ శిభిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు శిక్షణ శిభిర ఇంచార్జ్ ఏఐఎఫ్ఎఫ్ కోచ్ ఎండి అజార్ షరీఫ్ తెలిపారు. మే 1 నుంచి 31 వరకు ఉచిత వేసవి క్రీడాశిక్షణ శిబిరం ఉదయం, సాయంత్రం వరకు జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఈ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అజార్ పేర్కొన్నారు.

## తవక్కల్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు



అక్షర విజేత రామకృష్ణాపూర్
రామకృష్ణాపూర్ లోని తవక్కల్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మొత్తం 84 విద్యార్థులు పరీక్ష రాయగా 84 విద్యార్థులు పాస్ అయ్యారు. అదేవిధంగా కొంద్ర సాహితీ అనే అమ్మాయి రాష్ట్రస్థాయి ర్యాంక్ 10/10 సాధించింది. 9.8/10 ఐదుగురు విద్యార్థులు. 9 7/10 ముగ్గురు విద్యార్థులు సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను తవక్కల్ విద్యా సంస్థల చైర్మెన్ అబ్దుల్ అజీజ్ సన్మానించారు.

విజేత
బుధవారం మే 1,2024
హైదరాబాద్






## 10 జీపీఏ సాధించిన ముబీన్ ను సన్మానించిన హరినాధ శర్మ



అక్షర విజేత కొండపాక
పదవ తరగతి ఫలితాలలో జడ్పీహెచ్ఎస్ మర్పడగ విద్యార్థి మహమ్మద్ అబ్దుల్ ముబీన్ 10 జిపిఏ సాధించాడు. కొండపాక మండలంలోని రెండు పాఠశాలలు మాత్రమే 10 జీపీఏను సాధించాయి .ఈ సందర్భంగా మర్పడగ విద్యార్థిని ముబిన్ ను శ్రీ విజయ దుర్గ సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్ర నిర్వాహకులు హరినాథ శర్మగారు ఘనంగా సన్మానించారు. మరియు అదేవిధంగా మర్పడగా పాఠశాల100% ఉత్తీర్ణత సాధించినందుకు ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు హరినాథ శర్మగారు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రజిత గారు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు శివంపేట మండలంలో బి ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి పర్యటన!! జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండలంలోని పలు గ్రామాలలోమెదక్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకట్రాం రెడ్డి కి మద్దతుగా ప్రచారం చేయడానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నేడుఉదయం 8 గంటలకు దంతాలపల్లి గ్రామం నుండి ప్రచారం ప్రారంభిస్తారు. మండలంలోని దంతాన్పల్లిలో ప్రచార శంఖారావం పూరిస్తారు.

1. దంతాన్పల్లి 8:00గంటలకు
2. కొంతంపల్లి 9 :00గంటలకు
3. గుండ్లపల్లి 10:30 గంటలకు
4. మల్లుపల్లి 11:30 గంటలకు
5. మాగదూంపూర్ 12 గంటల కు
6. గంగాయపల్లి 1: గంటకు

భోజన విరమణ తర్వాత

7. దొంతి 4 గంటలకు
8. శభాష్ పల్లి 5బీ30 గంటలకు
9. పోతారం6:30 గంటలకు
10. తుపాకులపల్లి7:30 గంటలకు
11. పరికిబండ8:30 గంటలకు
12. గౌతజి గూడా 9:30 గంటలకు. మండలంలోని పలు గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పార్టీ కార్యకర్తలకు నాయకులకు, ముఖ్య కార్యకర్తలు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా శివంపేటమండల జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తావిజ్ఞప్తి చేశారు.గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పార్టీ కార్యకర్తలకు నాయకులకు, ముఖ్య కార్యకర్తలు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా శివంపేటమండల జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తావిజ్ఞప్తి చేశారు.



# అందరికీ మేలు చేస్తాం, ఆశీర్వదించండి
## టిడిపి అభ్యర్థులు కన్నా లక్ష్మీ నారాయణ,లావు శ్రీ కృష్ణ దేవరాయలు

అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
గడిచిన 5 ఏళ్లలో వైసీపీ పాలనలో ఉచిత కరెంటుకి కోతలు పెట్టడమే కాకుండా, వచ్చే కరెంట్ బిల్లుతో పేదలకు షాక్ తగిలిందని, పెరిగిన నిత్యవసరాలతో పేదల నడ్డి విరిగిందని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. మంగళవారం నకరికల్లు మండలంలోని చాగల్లు, కండ్లగుంట, చీమలమర్రి, చల్లగుండ్ల, నకరికల్లు గ్రామాల్లో లావు శ్రీకృష్ణదేవరాయలు, సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున తరలివచ్చి మద్దతు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పేదల మేలును కోరుతుందని వెల్లడించారు. అధికారంలోకి రాగానే ముందుగా పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా వారి, జీవనోపాధి పెరిగేలా పాలన సాగిస్తామని పేర్కొన్నారు. ఏ గ్రామాలకు వెళ్లిన ప్రజలు భారీ ఎత్తున తరలి వస్తున్నారని, ఇదే మా పార్టీ విజయానికి సూచికమని అన్నారు. ఇదే వరవడిని కొనసాగించాలని, నాయకులు మన పార్టీ ఆశయాన్ని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని అన్నారు. ఏ గ్రామాల్లో కెళ్ళిన చదువుకున్న యువత ఎక్కువమంది ఉద్యోగాలు లేక నిరుద్యోగ సమస్యతో ఇబ్బంది పడుతున్నారని, వీరందరికీ న్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు హయాంలో రాజధాని నిర్మాణం చేసుకుంటేనే పరిశ్రమలు వచ్చి యువతకు ఉపాధి అవకాశాలు దక్కుతాయని,ఇది ఏ కులానికో మతానికో వర్గానికి సంబంధించి కాదని, ఇదే అంశాన్ని ప్రజల్లోకి వివరించాలని అన్నారు. సాగుకి సమయానికి నీరు అందక రైతాంగం ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఇది మా సమస్య తీరాలంటే గోదావరి జలాలను సాగర్ కుడికాలువకి తెచ్చుకుంటేనే తీరుతుందని,ఇది జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, ఇది ఏ కులానికో, వర్గానికి మతానికి సంబంధించి అసలే కాదని ఇదే అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అర్హులందరికీ రెండు సెంట్లు స్థలాన్ని ఇవ్వబోతున్నామని, స్థలం ఉన్న వాళ్ళకి ఇల్లు కట్టే బాధ్యత తీసుకుంటామని అన్నారు. తెలుగుదేశం పార్టీ విడుదల



చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాలకు మేలు జరిగేలా ఉందని, ముఖ్యంగా మహిళలకు లబ్ధి చేకూర్చులా ఉందని అన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం కింద రూ. 15 వేలు, మూడు సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ప్రజలు కోరిన విధంగా రోడ్లు, డ్రైనేజీలు పిల్ల నిర్మాణాలు నేస్తమా చేయిస్తామని హామీ ఇచ్చారు.ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి పాలన ఎలా ఉందంటే ప్రజలకు చాక్లెట్ ఇచ్చి నెక్లెస్ తీసుకెళ్లిన చందంగా ఉందని విమర్శించారు. ఐదేళ్లు ప్రజలను పీకుతున్నారని, రాష్ట్రాన్ని, రాజధాన్ని నాశనం చేశారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఈ పరిస్థితుల మారుస్తామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి చేసిన దాని కన్నా రెట్టింపుగా తెదేపా అభివృద్ధి చేస్తుందని అన్నారు.

## నేడు శివంపేట మండలంలో బి ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి పర్యటన! ఎంపీపీ కల్లూరి హరికృష్ణ!!

అక్షర విజేత ,శివంపేట.
శివంపేట మండలంలోని పలు గ్రామాలలోమెదక్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకట్రాం రెడ్డి కి మద్దతుగా ప్రచారం చేయడానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నేడుఉదయం 8 గంటలకు దంతాలపల్లి గ్రామం నుండి ప్రచారం ప్రారంభిస్తారు. మండలంలోని దంతాన్పల్లిలో ప్రచార శంఖారావం పూరిస్తారు.

1. దంతాన్పల్లి 8:00గంటలకు
2. కొంతంపల్లి 9 :00గంటలకు
3. గుండ్లపల్లి 10:30 గంటలకు
4. మల్లుపల్లి 11:30 గంటలకు
5. మాగదూంపూర్ 12 గంటల కు
6. గంగాయపల్లి 1: గంటకు

భోజన విరమణ తర్వాత

7. దొంతి 4 గంటలకు
8. శభాష్ పల్లి 5బీ30 గంటలకు
9. పోతారం6:30 గంటలకు
10. తుపాకులపల్లి7:30 గంటలకు
11. పరికిబండ8:30 గంటలకు
12. గౌతజి గూడా 9:30 గంటలకు. మండలంలోని పలు గ్రామాలలో ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పార్టీ కార్యకర్తలకు నాయకులకు, ముఖ్య కార్యకర్తలు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా శివంపేటమండల ఎంపీపీ కల్లూరి హరికృష్ణవిజ్ఞప్తి చేశారు.

పార్టీ కార్యకర్తలకు నాయకులకు, ముఖ్య కార్యకర్తలు ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా శివంపేటమండల ఎంపీపీ కల్లూరి హరికృష్ణవిజ్ఞప్తి చేశారు.



# రైల్వే రక్షణ దళం ఆధ్వర్యంలో ఆపరేషన్ అమానత్

### ప్రయాణికుల వస్తువులను సంరక్షించే కృతజ్ఞత సేవ

### రై లులో మర్చిపోయిన బ్యాగ్ ను తిరిగి ఇచ్చిన ఆర్పిఎఫ్ సిబ్బంది

### ఆర్పిఎఫ్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రయాణీకుల వస్తువులను గుర్తించి భద్రంగా వారికి తిరిగి ఇచ్చేందుకు రైల్వే రక్షణ దళం (ఆర్పిఎఫ్) "ఆపరేషన్ అమానత్" అనే కొత్త పద్ధతిని ప్రారంభించింది. ఈ పద్ధతిని విశేషంగా ప్రయాణికులు పొరపాటున మరిచిపోయి విలువైన వస్తువులను సురక్షితంగా తిరిగి అందించడంలో ఉద్దేశించబడినది. ముంబాయి నుండి తాండూరు వరకు 12701 హుస్సేన్ సాగర్ ఎక్స్‌ప్రెస్ రైలు కోచ్ లో ప్రయాణించిన షేక్ సిరాజుద్దీన్ తన భార్యతో పాటు తాండూరు స్టేషన్లో దిగారు. అనంతరం వారు ప్రయాణించిన సీటు వద్దనే వారి వెంట తెచ్చుకున్న బ్యాగ్ (అందులో పదిహేను వేల రూపాయల విలువగల శాంసంగ్ ఎఫ్-13 మొబైల్ ఫోన్, ఒక లక్షా నలభై వేల రూపాయల విలువ చేసే 21 (గ్రాములు వివిధ బంగారు ఆభరణాలు) మర్చిపోయిన సంగతి గమనించిన వారు వెంటనే తాండూరులో డ్యూటీలో ఉన్న వికారాబాద్ ఆర్పిఎఫ్ కానిస్టేబుల్ సుదర్శన్ ను సంప్రదించారు. దీంతో తదుపరి వచ్చే వికారాబాద్ స్టేషన్ లో డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ కే.మణి కి తెలుపగా వెంటనే ఆయన స్పందించి వికారాబాద్ లో బ్యాగ్ ను సంరక్షించి దాగే యజమాని సిరాజుద్దీన్ కు తిరిగి అప్పగించారు. వికారాబాద్ స్టేషన్లో బ్యాగ్ దక్కించుకున్న సిరాజుద్దీన్ బ్యాక్ లో ఉన్న మొత్తం 1,55,000/- విలువ గల వస్తువులు తిరిగి పొందిన నేపథ్యంలో అతని భార్యతో కలిసి ఆర్పిఎఫ్ వారి ఆపరేషన్ అమానత్ సేవకు కృతజ్ఞతలు తెలిపారు.వికారాబాద్ స్టేషన్ లో డ్యూటీలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ కే.మణి కి తెలుపగా వెంటనే ఆయన స్పందించి వికారాబాద్ లో బ్యాగ్ ను సంరక్షించి దాగే యజమాని సిరాజుద్దీన్ కు తిరిగి అప్పగించారు. వికారాబాద్ స్టేషన్లో బ్యాగ్ దక్కించుకున్న సిరాజుద్దీన్ బ్యాక్ లో ఉన్న మొత్తం 1,55,000/- విలువ గల వస్తువులు తిరిగి పొందిన నేపథ్యంలో అతని భార్యతో కలిసి ఆర్పిఎఫ్ వారి ఆపరేషన్ అమానత్ సేవకు కృతజ్ఞతలు తెలిపారు.








# బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం గ్రామాలలో స్వాగతం పలుకుతున్న ప్రజలు



అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:
హత్నూర మండలంలోని సిరిపురం, తెల్ల రాళ్ల తండా, గోవిందరాజు పల్లి, లింగాపూర్ తదితర గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ ఉమన్న గారి దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో కెసిఆర్ సీఎం గా ఉన్న సమయంలో రాష్ట్రంలో రైతులు సుఖ సంతోషాలతో ఉన్నారని ఆయన తెలిపారు. వర్షాలు బాగా పడి పంటలు పండాయని ,ఒక గుంట కూడా ఎండిపోకుండా ప్రతి గుంటకు నీళ్లు అందాయని, రైతులకు రైతుబంధు, రైతు రుణమాఫీ, పంట బీమా పథకం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గర్భిణీలకు కేసీఆర్ కిట్టు, లాంటి పథకాలు ఎన్నో అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వం లోనే జరిగిందని, ఈ మధ్య కాలంలోనే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల కాలంలో పంటలు ఎండిపోయి , లో వోల్టేజ్ తో బోరు మోటర్లు కాలిపోతున్నాయని, విద్యుత్తు సరైన సమయానికి రాక పంటలు ఎండిపోయాయని ఆయన తెలిపారు. అనతి కాలంలోనే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, తూతూ మంత్రంగా పథకాలను అమలు చేసి, నేడు పార్లమెంట్ ఎలక్షన్ల కోసం మళ్లీ ఓట్లు అడుగుతూ దేవుళ్ళ పైన ఒట్లు భాషలు వేస్తూ, ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడం కోసం అడ్డదారులు తొక్కుతుందని ఆయన ఎద్దేవా చేశారు. ఎలక్ట్రిసిటీ బిల్లు 0 బిల్లు ఇస్తామని ఎలక్షన్ కోడ్ నేపంతో కరెంటు బిల్లులు వసూలు చేస్తున్నారని ఇచ్చిన హామీ తుంగలో తొక్కారని ఆయన తెలిపారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రూపాయలు వసూలు చేస్తూ మిగతావి అకౌంట్లో వేస్తామని ఇప్పటివరకు సబ్సిడీ ఇవ్వట్లేదని ఆయన పేర్కొన్నారు. అందుకే రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకటరామిరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాయిలాల నరసింహులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రవీందర్, మాజీ సర్పంచ్లు శ్రీకాంత్, భాస్కర్, లక్ష్మీనారాయణ, నరేందర్, వీరేందర్ , నర్సింలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెక్కెం చెరువును సందర్శించిన: జూపల్లి అరుణ్ బాబు

**జరిగిన నష్టానికి ప్రత్యామ్నాయం మార్గం చేస్తాం!!**

**మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం!!**



అక్షరవిజేత చిన్నంబావి
వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని బెక్కం చెరువును సందర్శించిన జూపల్లి అరుణ్ బాబు.గత వారం నుంచి బెక్కెం చెరువులో చేపలు నీళ్లు లేక చనిపోతున్నాయని దానివల్ల మత్స్యకారుల తీవ్ర నష్టాన్నికి గురవుతున్నారని తెలుసుకొని స్వయంగా తానే వచ్చి చెరువు సందర్శించి మత్స్యకారులతోని జరిగిన నష్టం గురించి మాట్లాడి తెలుసుకుని అధికారులతోని మాట్లాడి మీకు తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.మత్స్యకారులు మాట్లాడుతూ చెరువు లోతు లేకపోవడం తీవ్ర ఎండల వల్ల చెరువులోని నీటి తగ్గిపోవడం జరుగుతుంది.దీనివల్ల చాపలు చనిపోతున్నాయని,ఈ చెరువు పైనే మత్స్యకార కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని దయచేసి అధికారులతో మాట్లాడి బెక్కెం చెరువును పూడికతీస్తే కొంతవరకు ఈ నష్టం జరగకుండా ఉంటుందని వారు కోరార.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కల్యాణ్ రావు,చిదంబర్ రెడ్డి,మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్,పెబ్బేటి రామచంద్ర రెడ్డి,గజ్జె ఈదన్న యాదవ్,పసుపుల రంజిత్ కుమార్,చెరువు సొసైటీ సభ్యులు

# వేములవాడ పట్టణం లోని గ్రౌండ్ హెూటల్ లో బీజేపీ వేములవాడ అసెంబ్లీ స్థాయి సన్నాహక సమావేశం..

అక్షర విజేత వేములవాడ
బండి సంజయ్ కామెంట్స్...



ం దేశ ప్రధాని మోడీ ఈ నెల 08 తేదీన వేములవాడ పర్యటన ను విజయవంతం చేయండి..
ం రాజన్న ను దర్శించుకుంటారు.
ం గతంలో 10 ఏళ్ల కాలంలో నీచ రాజకాయలు జరిగాయి
ం దేశ ప్రజలు కూడా తెలంగాణ రాజకీయల గురించి మాట్లాడుతున్నారు, సభ్య సమాజం తల దించుకుంటున్నారు
ం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేశారు, చివరికి భార్య భర్తల మధ్య సంభాషణ విన్న నీచమైన వ్యక్తులు
ం సిరిసిల్ల అడ్డాగా ట్యాపింగ్ జరిగింది
ం కాంగ్రెస్ ఫేక్ వీడియోస్ లు తయారు చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు
ం సమాజం కి తప్పుడు సమాచారం ఇవ్వాలని చూస్తున్నారు
ం బి ఆర్ ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ కి భయపడ్డాది, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ చూసి భయపడుతుంది
ం దేశం లో మళ్ళీ బీజేపీ అధికారంలో వస్తుంది.
ం ఇచ్చిన హామీలు నెరవేర్చక కర్ణాటక లో లాగే తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది..
ం ఏ పార్టీ అయినా పేద ప్రజల బతుకులతో ఆడుకోవద్దు
ం రిజర్వేషన్ లు ఎత్తి వేస్తాం అని తప్పుడు ప్రచారాలు చేయడం కరెక్ట్ కాదు..
ం రిజర్వేషన్ లను పక్కగా అమలు చేసింది బీజేపీ పార్టీ
ం కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నికి భిన్నంగా వ్యవహరిస్తుంది.
ం 54 ఏళ్ల కాంగ్రెస్ ప్రధాని లు డా బి ఆర్ అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని చెప్పలేదు
ం డా. అంబేద్కర్ ను ఓడ గొట్టింది కాంగ్రెస్ పార్టీ
ం ప్రధాని స్వయంగా చెప్పాడు, డా బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టిన భిక్ష తోనే ప్రధాని అయ్యాను అని...
ం డా. అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తున్నాం
ం తెలంగాణ లో వార్ వన్ సైడ్ గా బీజెపీ కోనసాగుతుంది.
ం కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి ని చూసి నవ్వూకుంటున్నారు
ం ఆరు గ్యారంటీ అమలు పరచకుండా బీజేపీ పై తప్పుడు ప్రచారలు చేస్తున్నారు
ం చిల్లర పాలిటిక్స్ చేయవద్దు,
ం కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో ఎవరికి తెలువదు,
ం బి ఆర్ ఎస్ హాయంలో మూడు సార్లు బ్రిడ్జి కూలింది.
ం బి ఆర్ ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ అన్ని తెలుసు అంటారు..ఎం తెల్వవదు.
ం నన్ను వెధవ అన్నాడు ఓ లీడర్ అట్లా అంటే వెయ్యి సంవత్సరాలు బాగుండు అని.
ం బి ఆర్ ఎస్ నాయకులు సైతం బరితెగించి మాట్లాడుతున్నారు.
ం పేద వారి పట్ల ఎవరు అయిన గౌరవంగా మాట్లాడాలి...
ం దమ్ముంటే పాలిటిక్స్ లో క్లారిటీ గా ఉండాలి, తప్పుడు ప్రచారాలు, మెసేజ్ లు చేయవద్దు.

# ఫ్యాను గుర్తుదే ప్రభంజనం,అంబటి, అనిల్ ప్రచారం



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:
వైయస్సార్సీపి శ్రేణుల అభిమానం ముందు మండుటెండ వెలవెలబోతోంది. పండు వెన్నెలగా మారిందా అన్నట్లు అశేష ప్రజానీకం ప్రచారాన్ని విజయతీరాలకు చేరుస్తున్న తీరు పార్టీ నేతల్లో సరికొత్త జోష్ నింపుతోంది.రాజుపాలెం మండలం అనుపాలెంలో జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్ లకు అపూర్వ ఆదరణ లభించింది.పసిపిల్లలను సైతం భుజానికి ఎత్తుకొని జండాలు చేతబూని జై జగన్, జై అంబటి, జై అనిల్ అన్న అంటూ నినదిస్తున్న తీరు తీరు ఎన్నికల వేడిని పీక్ లెవల్ కి చేర్చింది.వైయస్సార్సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి అంబటి రాంబాబు,నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవులు ప్రచారం నిర్వహించారు. జైత్రయాత్రలా సాగిన ప్రచారములో స్థానికులు విశేషంగా తరలివచ్చారు. మహిళలు ఎదురేగి హారతులు ఇచ్చారు. గుమ్మడికాయలతో దిష్టి తీశారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మసీదులో ముస్లిం పెద్దలతో కలిసి నమాజ్ చేశారు. అనంతరం ప్రచారథంపై పలు వీధులలో పర్యటించారు. ముఖ్య నేతలను వారి గృహాలకు వెళ్లి కలుసుకున్నారు. రానున్న ఎన్నికలకు వారిని సమయత్తం చేశారు. స్థానిక నాయకులకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకొని 99 శాతం హామీలను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. చేసేదే చెప్తాడని, చెప్పింది చేస్తాడనె నమ్మకం, విశ్వసనీయత ప్రజల్లో ఉందన్నారు. అందుకే సిఎం జగన్ హీరోల మళ్ళీ జనంలోకి వస్తున్నారని వివరించారు. చంద్రబాబు నాయుడు మాయమాటలను, మోసపూరిత వాగ్దానాలను నమ్మొద్దని ఆయన అభ్యర్థించారు. హామీలనే మాఫీ చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదన్నారు.అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్లమెంటు పరిధిలో చారిత్రాత్మక విజయంలో మీరందరూ భాగస్వామ్యులు కావాలన్నారు. జగనన్న మనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని వివరించారు. రాజకీయంగా అణగారిన వర్గాలకు అవకాశం కల్పించిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి, రాజ్యాధికారం వైపు పయనిద్దాం రండి అంటూ పిలుపునిచ్చారు.

# అంగన్వాడి వారిది ఆడింది ఆట పాడింది పాట..








నిరుపేద ప్రజలకు పౌష్టికాహారం విద్య అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ప్రముఖ ప్రాధాన్యత ఇచ్చారు అంగన్వాడి సెంటర్లకు అన్ని రకాల పౌష్టిక ఆహారపు సామాగ్రి, పిల్లలకు సంబంధించిన ఆట వస్తువులు పంపిణీ చేస్తూ నిరుపేద విద్యార్థులకు విద్యను చిన్నారి దశలోనే అందించేందుకు అంగన్వాడీలు కృషి చేయాలని ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్నరు.

అయితే ఇందుకు భిన్నంగా పలు ప్రాంతాలలో అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా నడిపించుటకాని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని అందించడం లేదని విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి.

అందుకు ప్రధాన కారణం మారుమూల ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాలు ఉండటంతో పాటు సరైన క్షేత్రస్థాయి పరిశీలన పర్యవేక్షణ లేకపోవడంతో ఆడింది ఆట పాడిందే పాటగా అంగన్వాడి కేంద్రాలు నిర్వహకులు తీరు కల్పిస్తూ ఉంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ గ్రామపంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాలలో అంగన్వాడీ కేంద్రాలు నామమాత్రం గానీ నడుస్తూ ఉన్నాయి .పౌష్టికాహారం కూడా అందించడంలో నిర్లక్ష్యంతో పాటు వాటిని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

ఎవరైనా ప్రశ్నిస్తే గురుషిగా సమాధానం చెప్పడంతో పాటు ఇష్టానుసారంగా అంగన్వాడీ నిర్వహణ జరుగుతుందని విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి.

ఈ ప్రాంతాలలో అంగన్వాడీ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే ఇక్కడ జరుగుతున్న పరిస్థితి అధికారులకు తెలుస్తుంది.
ప్రభుత్వం చేపట్టిన పథకానికి తూట్లు పొడుస్తూ సామాగ్రిని స్వాహా చేస్తున్నారని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ కూడా పేద ప్రజల పిల్లలకు విద్య పౌష్టికాహారం అందించాల్సింది పోయి వారిపోయిన దురుసుగా ప్రవర్తించడంతోపాటు ప్రభుత్వ లక్ష్యానికి గండి కొడుతున్నారు.

బత్తుల నగర గ్రామంలో ఉన్న అంగన్వాడీలు కేవలం ఒకరు ఇద్దరు పిల్లలు మాత్రమే హాజరవుతూ ఉండటం ఇక్కడ గమనించవలసిన విషయం కానీ లిస్టులో మాత్రం ఎక్కువ మతంలో పిల్లలు బాలింతలు హాజరవుతున్నట్లుగా లెక్కల్లో చూపిస్తున్న వైనం.

వచ్చేది తక్కువ మంది పిల్లలు కానీ అందుకు సంబంధించిన వివరాల్లో మాత్రం పూర్తిస్థాయిలో విద్యార్థులు బాలింతలు హాజరవుతున్నట్టుగా పౌష్టికాహారం అందిస్తున్నట్లుగా వారు లెక్కల్లో చూపిస్తున్నారని విమర్శలు గట్టిగా వినిపిస్తున్నాయి చుట్టుపక్కల ఎవరిని అడిగిన గాని ఆ ప్రాంతంలో నిర్వాహకురాలు కొంచెం దురుసుదానంతో ఉంటుందని వాదన కూడా వినిపిస్తుంది.

ప్రభుత్వ లక్ష్యాన్ని చేరువ చేయాలంటే క్షేత్రస్థాయిలో ఉన్నతాధికారులు పరిశీలన చేస్తూ మండలంలో ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాలను ప్రతి వారం పర్యవేక్షణ చేస్తూ పిల్లలకు బాలింతలకు అందించవలసిన పౌష్టికాహారాన్ని అందేలాగా చూడవలసిన బాధ్యత ఉన్నతాధికారుల దే.

ఇకనైనా పలు ప్రాంతాల్లో నిర్లక్ష్యంగా నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాల దృష్టి సారించి చర్యలు తీసుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని సఫలీకృతం చేసేలాగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

విజేత
బుధవారం మే 1,2024
హైదరాబాద్






# చలివేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్




అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ పురపాలక సంఘము ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్, పురపాలక సంఘం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాలను మంగళవారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. వేసవికాలం దృష్ట్యా పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బంది పడకుండా చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, మున్సిపల్ సిబ్బంది రవికుమార్, రమాకాంత్, సుధాకర్, ఇద్దయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత




అక్షరవిజేత, దేవరకొండ టౌన్

దేవరకొండ మండలం కొండ భీమనపల్లి పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల బాలుర పాఠశాల (కోల్ ముంతల్ పహాడ్) లో పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రజిత తెలిపారు. మొత్తం 73 మంది విద్యార్థులకు 39 మంది విద్యార్థులు 9 జిపిఏ పైగా, 25 మంది విద్యార్థులు 8 జిపిఏ పైగా, 8 మంది విద్యార్థులు 7 జిపిఏ పైగా 73 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

# దేవరకొండలో బిజెపి ఇంటింటి ప్రచారం..



అక్షరవిజేత,దేవరకొండ టౌన్

దేవరకొండలో అంజయ్య కాలనీ 89 బూత్ లో ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మంగళవారం ఇంకేంటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు చండీశ్వర్, మీడియా కన్వీనర్ రెడ్డి శంకర్, అర్థం రమేష్, ఇరుగదెళ్ల శ్రీను, నాగేంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రుల సమావేశాన్ని జయప్రదం చేయాలి.

## తల్లాడ సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.

అక్షర విజేత తల్లాడ:



మే 1వ తేదీన తల్లాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ఈ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ తెలిపారు. మంగళవారం తల్లాడ లో జరిగిన ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు కాప సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బహిరంగ సభకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి హాజరవుతారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతో పాటు కలిసొచ్చే పార్టీల నాయకులందరినీ కలుపుకొని సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గాన్ని 100 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు. గ్రూపులకతీతంగా ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గ్రూపేనని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, మారెళ్ళ లక్ష్మణరావు, పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, అన్నెం కోటిరెడ్డి, సిపిఎం నాయకులు అయినాల రామలింగేశ్వరరావు, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, గోవిందు శ్రీనివాసరావు, వివిధ గ్రామాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.లి

# మర్కుక్ మండలం బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి సెగలు

## పలువురు ముఖ్య నేతలు కాంగ్రెస్ లో చేరనున్నట్లు సమాచారం
## కెసిఆర్ ఫామ్ హౌస్ పక్కన ఇరు గ్రామాల సర్పంచులు కాంగ్రెస్లో చేరిక

అక్షర విజేత గజ్వెల్ :-(మర్కుక్)




సిద్దిపేట జిల్లా మాజీ సీఎం కెసిఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లి లో మరియు మండల కేంద్రము అయినా మర్కుక్ లో బిఆర్ఎస్ పార్టీలో అసంతృప్తి సెగలు నెలకొన్నాయి. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ కుడిపక్క గ్రామమైన శివార్ వెంకటాపూర్ సర్పంచ్ మంజుల నర్సింలు ఇటీవల కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు మరియు మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఫామ్ హౌస్ కు ఎడమ పక్కనా కేసీఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లి సర్పంచ్ భాగ్య బిక్షపతి కూడా సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. దీనికి కారణం కేసీఆర్ ఫామ్ హౌస్ సమీపంలోని నాయకులు, నియోజకవర్గంలో ఉన్న కేసీఆర్ అనుచరులు నాయకులు కనీస ప్రోటోకాల్ ప్రకారం గ్రామ సర్పంచులను గ్రామ అధ్యక్షులను పట్టించుకోకపోవడం ముఖ్య కారణమని సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు ఆవేదన వెళ్ళవా చేశారు. గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులు రాక గ్రామ సర్పంచులు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని మండలంలోని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. అసంతృప్తిలో ఉన్న మరికొందరు నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు వార్డు మెంబర్లు అతి త్వరలో కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరనున్నట్లు సమాచారం.

# గుండెకు సంబంధించి అరుదైన శాస్త్ర చికిత్స విజయవంతం

## డాక్టర్ అంజిరెడ్డి మల్టీస్పెషల్టి హాస్పిటల్



అక్షర విజేత,పల్నాడు బ్యూరో:

పల్నాడు జిల్లా. నరసరావుపేట పట్టణంలో డాక్టర్ అంజిరెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందుపల్నాడు జిల్లాలో మొట్టమొదటిసారిగా గుండెకు సంబంధించిన పేస్ మేకర్ అనే మిషన్ను పేషెంట్ గుండెలో అమర్చడం జరిగింది.ఈ సర్జరీని డాక్టర్ అంజి రెడ్డి హాస్పిటల్ ప్రముఖ ఇంటర్ వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కోట శబరి గిరీష్ ఆధ్వర్యంలో గుండెకు సంబంధించిన అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్ అధినేత డాక్టర్ లొకిరెడ్డి శ్రీనివాస రెడ్డి మీడియా సమావేశంలో నిర్వహించారు. 72 సంవత్సరాల శ్రీనివాస్ అనే వ్యక్తి కి ఎల్ బీబీ ఫేస్ మేకర్ ను విజయవంతంగా గుండెకు అమర్చడం జరిగింది. ఈ ఫేజ్ మేకర్ ను అమర్చడంతో గుండె పనితనాన్ని పెంచే అవకాశం ఉందని, దాదాపు 13 నుంచి 15 ఏళ్ల వరుకు పనిచేస్తుందని తెలియజేశారు. అంతేకాకుండా గుండెకు సంబంధించిన అన్ని జబ్బులు, యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టి అయినటువంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు కార్పొరేట్ స్థాయి వైద్యమును డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్ పల్నాడు జిల్లాకి తీసుకువచ్చి ఎంతోమంది రోగుల ప్రాణాలు కాపాడమని తెలియజేశారు.ఈ అత్యాధునిక వైద్య సదుపాయాలు పల్నాడు జిల్లా, పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని తెలియజేశారు.

# త్రాగునీరు శాశ్వత పరిష్కారం చూపిన మంత్రి జూపల్లి: విద్యాసాగర్ రావు



అక్షరవిజేత చిన్నంబావి

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమరూరు గ్రామానికి అడిగిన తక్షణమే త్రాగునీరు దాహార్తిని తీర్చునందుకు పెద్దమారు గ్రామ ప్రజలు జూపల్లికృష్ణరావు గారికి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా పెద్దమారూరు నాయకులు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ పిలిస్తే పలుకే నాయకుడు మన జూపల్లి కృష్ణారావు మనం వారికి ఎప్పటికీ రుణపడి ఉండాలని గుర్తు చేశారు.ఇప్పటినుంచి మన గ్రామానికి ఎల్లవేళలా కృష్ణ రావు చేదోడు వాదోడుగా ఉంటారని మునుముందు గ్రామంలో ప్రజలకు కావాల్సిన పనులు చేపిస్తానని మాటిచ్చారు.ఇప్పటికే పెద్దమారూర్ ను దృష్టిలో పెట్టుకొని తాగునీరు ఇబ్బందిని తీర్చారని ప్రజల సమక్షంలో విద్యాసాగర్ రావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ బంగారి నరసింహారెడ్డి,సింగల్ విండో వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు,సీనియర్ నాయకులు హనుమంతరావు,చుక్కారావు,రాజ్ కుమార్,నరేష్ యాదవ్,వాటర్ మాన్ ఎల్లయ్య,కాలనీవాసులు,కేతపాగా శివ,కేతుపాగా మధు,సురేష్,బుడ్డయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో విజయకేతనం. గౌతమి పాఠశాల యందు పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం.



అక్షర విజేత,: మరికల్/ ధన్వాడ:

పేట జిల్లా లాల్కోట క్రాస్ రోడ్ వద్ద ఉన్న గౌతమి మోడల్ హై స్కూల్ నందు పదవతరగతి ఫలితాలలో అత్యధిక జిపిఏ సాధించిన స్కూల్ విద్యార్థులు

సోఫియా 10/10 జిపిఏ,
స్పందన 9.8 జిపిఏ,
కీర్తనా 9,5 జిపిఏ,
కావేరి 9.3,జిపిఏ,
నవ్య 9.2 జిపిఏ,
మహీన్ 9.0 జిపిఏ,
9 పైగా 6 గురు విద్యార్థులు
8 పైగా 8 విద్యార్థులు
7 పైగా 2 విద్యార్థులు

మొత్తం 17 మంచి విద్యార్థులు100% ఉత్తీర్ణత సాధించారు. 10 /10 జిపిఏ సాధించిన విద్యార్థినికి మరియు మిగతా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం తరఫున ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్, రాజేందర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.విద్యార్థులు100% ఉత్తీర్ణత సాధించారు. 10 /10 జిపిఏ సాధించిన విద్యార్థినికి మరియు మిగతా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం తరఫున ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్, రాజేందర్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మూడవ సారి నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి బిజెపి నాయకులు పిల్లి కరుణాకర్



అక్షర విజేత నంగునూర్:–
నంగునూర్ మండల్ తిమ్మాయిపల్లి గ్రామ%శీ% లో మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్ రావుని గెలిపించాలని ప్రచారంలో బాగంగా బిజెపి నాయకులు 2వ రోజు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మూడవసారి నరేంద్ర మోడీ ని ఆశీర్వదించి పువ్వు గుర్తుకు ఓటేయమని కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రదాన కార్యదర్శి పిల్లి కరుణాకర్ ముదిరాజ్ బుత్ అధ్యక్షుడు మల్యాల ప్రశాంత్ సినీయర్ గ్రామం నాయకులు పుట్ట పర్శరాములు చేర్యాల నరేష్ పిల్లి రాకేష్ పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాల్లో ఇటిక్యాల మండలంలో 91.29% ఉత్తీర్ణత మండల విద్యాధికారి రాజు



అక్షర విజేత అలంపూర్
గత నెల 18 నుండి 30 తారీకు వరకు నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ఫలితాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని అన్ని పాఠశాలల విద్యార్థులు కలిపి 613 మంది పరీక్షకు హాజరవ్వగా 559 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 52 మంది విద్యార్థులు ఫెయిల్ అయి మొత్తము మండల పరిధిలో 91.19 శాతము ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి రాజు తెలిపారు.మండల పరిధిలో 13 జిల్లా పరిషత్ హై స్కూల్, ఒక కేజీబీవీ పాఠశాలల్లో బాలురు 150 మంది, బాలికలు 151 మంది మొత్తం 301 మంది పరీక్షలకు హాజరవ్వగా వారిలో 119 మంది బాలురు, 128 మంది బాలికలు మొత్తం 247 మంది ఉత్తీర్ణత సాధించారు. 31 మంది బాలురు , 21 మంది బాలికలు మొత్తం 52 మంది ఫెయిల్ అయి 82.05 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల పరిధిలో మూడు గురుకుల పాఠశాలల విద్యార్థులు 227 మంది పరీక్షకు హాజరవ్వగా 227 మంది విద్యార్థులు పాసై 100% ఉత్తీర్ణత సాధించారు.రెండు ప్రైవేటు పాఠశాలల్లో 57 మంది బాలురు 28 మంది బాలికలు మొత్తం 85 మంది పరీక్షకు హాజరవ్వగా మొత్తం 85 మంది పాసై 100% ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ పాఠశాలలో చదివి పరీక్షకు హాజరై మండల స్థాయిలో మొదటి అత్యధిక జిపిఏ 9.8 సాధించిన పెద్దదిన్నె గ్రామానికి చెందిన బి ఇందు, రెండవ అత్యధిక 9.7 సాధించిన చిన్నారిని మండల విద్యాధికారి రాజు ప్రత్యేకంగా అభినందించారు. వారితోపాటు వివిధ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరిని , విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయుల ందరినీ మండల విద్యాధికారి రాజు అభినందించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందకుండా మళ్లీ రాబోయే పరీక్షలలో కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని ఎంఈఓ రాజు విద్యార్థులకు సూచించారు.



# ప్రజలే మాకు దేవుళ్ళు. ప్రజాసేవ చేయడంలోనే తృప్తి..

### లిఇచ్చిన హామీలన్నీ అమలు చేసాం...

### లిరాష్ట్రస్థాయిలో ఆదర్శవంతంగా భీమవరం నియోజకవర్గం అభివృద్ధి...

### లిరాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



లిఅక్షరవిజేత,భీమవరం:
ప్రజలే మాకు దేవుళ్ళని, ప్రజా సేవలోనే తృప్తి ఉందని, 2019లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం పట్టణంలోని 22, 23, 25, 26, 27, 28 వార్డులలో పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒక మాట ఇస్తే ఆ మాటలను కచ్చితంగా నిలబెట్టుకుంటారని ప్రజలు ఈ ఐదేళ్ల పరిపాలనలో గుర్తించారని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడుదల చేసే ఎన్నికల మేనిఫెస్టో పై ఎదురు చూసారని, మేనిఫెస్టో విడుదల చేసిన వెంటనే ప్రజలు హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ప్రజలకు మేలు చేసేది కేవలం వైసీపీ ప్రభుత్వం మాత్రమేనని ప్రజలు గుర్తించారు కాబట్టి వచ్చే నెల 13వ తేదీన జరగబోయే ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా 175 సీట్లకు 175 సీట్లను, 25 ఎంపీ సీట్లను వైసిపి అఖండ మెజార్టీతో గెలుచుకుంటుందని అన్నారు. 2014లో చంద్రబాబు 600కు పైగా హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని, చంద్రబాబు చేసిన మోసాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఎటువంటి సిగ్గు లేకుండా మరోసారి కూటమితో కలిసి ప్రజల ముందుకు వస్తూ లేనిపోని హామీలను ఇస్తున్నారని అన్నారు. దయచేసి ప్రజలు చంద్రబాబు కూటమి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

ఆదర్శవంతంగా భీమవరం నియోజకవర్గం అభివృద్ధి..

గడిచిన 58 నెలల పరిపాలనలో భీమవరం నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడం జరిగిందని ఆయన అన్నారు. రెండు సంవత్సరాలు పాటు కరోనా కారణంగా చాలా అభివృద్ధి పనులు ఆగిపోయినప్పటికీ, కరోనా ప్రభావం తగ్గిన తర్వాత ఆ పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో కూడా తాను ప్రజలకు అండగా ఉన్నానని, అందుబాటులో ఉన్నానని, ప్రాణం సైతం లెక్కచేయకుండా కరోనా బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకుని వాటిని అక్కడికి అక్కడే పరిష్కరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైల్వే అధికారుల సహకారంతో అండర్ టన్నెల్స్ ను నిర్మించి ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టడం జరిగింది అన్నారు. కోటి లీటర్ల మంచినీటి సామర్థ్యాన్ని రెండు కోట్ల 80 లక్షల లీటర్ల వరకు పెంచడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో సుమారుగా 15 వేల మందికి పైగానే పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులను తాను ల్యాండ్ మార్క్ గా చేయడం జరిగిందన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ గా గూడూరి ఉమాబాలను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

అడుగడుగున నీరాజనాలు..

ఎన్నికల ప్రచారంలో ముఖ్యంగా మహిళలు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు పూలతో అడుగడుగునా నీరాజనాలు పలికారు. ప్రతి వార్డులో కూడా ఆయన రాక కోసం ప్రజలు ఎదురుచూశారు. కొంతమంది ఆయనతో సెల్ఫీ దిగారు. ఈ ప్రచారాల్లో గూడూరి జగదీష్, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, బొగ్గు జయరాం, చిగురుపాటి రాజు, జట్ల రాంబాబు, పోతుల జక్రి, కట్టా మధు, పతివాడ రాజేంద్ర, ముల్లి నరసింహమూర్తి, సుంకర బాబురావు, రాయప్రోలు శ్రీనివాస మూర్తి, కొల్లూరి చంటి, మానేపల్లి నాగన్న బాబు, చెలంకూరి వీర వెంకట సత్యనారాయణ,తాడి వెంకటేశ్వర్ రెడ్డి, బాలం శ్రీనివాస్, కసిరెడ్డి బాలాజీ, జెట్టి వెంకటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడింది::గణబాబు



అక్షర విజేత గోపాలపట్నం:: వైసీపీ పాలనలో రాష్ట్ర భవిష్యత్తు అలాగే నియోజకవర్గ అభివృద్ధి కుంటిపడిందని పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పెధకంశెట్టి గణబాబు అన్నారు, సోమవారం పార్టీ గోపాలపట్నం కార్యాలయంలో 56వ వార్డు దయానందనగర్, చాకలిగడ్డ ప్రాంతానికి చెందిన జిల్లా టిడిపి ఎస్టి మోర్చా ప్రెసిడెంట్ నాగయ్య ఆధ్వర్యంలో దయానంద్ నగర్, చాకలిగడ్డ ప్రాంత వాసులు గణబాబుని కలిసి తమ మద్దతు ప్రకటించారు, మిమ్మల్ని గెలిపించుకునే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా ఘన బాబు మాట్లాడుతూ మీ ప్రాంత సమస్యలు ఏమైనా నేరుగా చెప్పుకోవడానికి మీకు అందుబాటులో ఉంటానని, మీ సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని, మన ప్రాంతం అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇస్తూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ భరత్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు, కార్యక్రమంలో 56వ వార్డు టిడిపి కార్పొరేటర్ సరగడం రాజశేఖర్, విశాఖ పార్లమెంట్ కార్యదర్శి శివ శంకరరావు, సిహెచ్ కుమార్, పొట్నూరు శ్రీనివాస్, పార్వతీ, సరస్వతి, వెంకటలక్ష్మి ,అరుణ్ కుమార్ అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# 10 జిపిఏ సాధించిన యూనివర్సల్ విద్యార్థిని . ఎస్ఎస్సి ఫలితాలలో యూనివర్సల్ ముందంజ.






అక్షర విజేత తల్లాడ:
మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో స్థానిక యూనివర్సల్ విద్యాలయంకు చెందిన బి.హర్షితరెడ్డి 10 కి 10 జి.పి.ఏ సాధించి తల్లాడ మండలంలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. %+%. నివాస్ 9.8 జిపిఏ,శాలిహా 9.8, జెస్వంత్ 9.8, ఉదయనగ 9.8 జిపిఏ సాధిచారు.9 జిపిఏ కు పైగా 16 మంది విద్యార్థులు సాధించారు.మొత్తం 32 మంది ఉత్తీర్ణులై పాడశాల కీర్తిని పెంపోందిచారు .
ఈ విజయం సాధించడం పట్ల యూనివర్సల్ విద్యాలయం కరస్పాండెంట్ టీ కె. ప్రసన్నన్ ,డైరెక్టర్ టీ కె. మరీ సోఫియా, ఇంచార్జి ప్రిన్సిపాల్ యాకుబ్, సబ్జెక్టు టీచర్స్ మోహన్, రవి, నగేష్, బీజాన్ రమేష్, మనీషా మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ప్రతిభకు పేదరికం అడ్డులేదు...

### పదో తరగతి ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్డీవో అభినందనలు...



లిఅక్షరవిజేత,భీమవరం:
ప్రతిభకు పేదరికం అడ్డులేదని, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అన్ని సౌకర్యాలు ఉంటాయని విద్య కోసం నిరంతర పట్టుదలతో విద్యార్థులు ఉంటే ప్రగతి సాధన సులభమవుతుందని ఆర్డీవో శ్రీనివాసులు రాజు అన్నారు. శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి ప్రతిభావంతులను ఆర్డీవో శ్రీనివాసులు రాజు అభినందించారు. నేను కూడా సాధారణ రైతు కుటుంబంలో జన్మించానని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివానని, క్రమశిక్షణతో ముందుకు సాగితే ప్రగతి సాదించువచ్చునని అన్నారు. కేవలం పాస్ మార్కుల కోసమే కాకుండా ప్రాపంచిక విషయాలలో కూడా పట్టుసాధించాలని, తల్లిదండ్రులను ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 582 అత్యధిక మార్కుల సాధించడం గొప్ప విశేషమని విద్యార్థులను అభినందించారు. నిర్వాహకులు రంగసాయి మాట్లాడుతూ ఈ ప్రతిభ సాధించిన విద్యార్థులకు , వెంకటేశ్వర బదిర పాఠశాల విద్యార్థులకు రూ వెయ్యి చొప్పున భీమవరం ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జి రామకృష్ణంరాజు సహకారంతో నగదుతోపాటు ప్రశంసా పత్రం మేమెంటో ఆర్డీవో చేతుల మీదుగా అందించామని తెలిపారు. ఈ అవార్డులో నగదును అందుకున్న వారిలో జేఎల్ బి మున్సిపల్ హైస్కూల్ 582 (ఇద్దరు), పీఎస్ఎమ్ గర్ల్స్ హైస్కూల్ 581 (ఇద్దరు), చినరంగనిపాలెం హైస్కూల్ ఒకరు అందుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో జేఎల్ బి హెడ్మాస్టర్ ఇవి శ్రీనివాస్, భీమవరం పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## కత్తి చిన్న బాలస్వామి భౌతిక గాయాన్ని సందర్శించిన : కే సి రెడ్డి చిన్నారెడ్డి



అక్షరవిజేత చిన్నంబావి

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామం లో ఎస్సీ కాలనీలోని అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించిన కత్తి చిన్న బాలస్వామి మరణ వార్త తెలుసుకొని బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాలస్వామి గారి భౌతిక గాయాన్ని సందర్శించి నిరుపేద అయిన బాలస్వామి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటామని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ఐదు (?5000) వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేసిన కే సి రెడ్డి చిన్నారెడ్డి, మృతుని భార్య పెంటమ్మకు మనోధైర్యం కల్పిస్తూ ఏ ఆపద వచ్చినా అన్ని విధాలా మేము ఆదుకుంటామని భరోసా కల్పించారు.చిన్నబాలస్వామి పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో కొప్పునూరు,గ్రామ మాజీ సర్పంచ్ కత్తి నరసింహ,మాజీ ఉప సర్పంచ్ తగరం కురుమయ్య,టిడిపి నాయకులు హస్నుద్దీన్,వడ్డేమాన్ రామకృష్ణుడు,మాజీ రెండవ వార్డు మెంబర్ తగరం నరసింహ,మాజీ స్కూల్ చైర్మన్ తగరం నాగరాజు,హిట్లర్ నరసింహ,వడ్డేమాన్ శాలయ్య,కత్తి గ్యాంగ్ లీడర్,కృష్ణయ్య,వడ్డేమాన్ నిరంజన్,గోపాలకృష్ణ,కత్తి రాజు,తగరం రామచందర్,తదితరు ఉన్నారు.

## 89వ వార్డులో హుషారుగా ఆనందకుమార్ ప్రచారం



అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖ పశ్చిమ నియోజకవర్గం పరిధి 89వ వార్డులో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ కుమార్ తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు, ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ప్రచారంలో ఆనంద్ తన జోరును ప్రదర్శిస్తున్నారు, తన విజయమే లక్ష్యంగా, జగన్ ముఖ్యమంత్రి కావటమే ధ్యేయంగా, నియోజకవర్గంలో గల అన్ని వార్డులలో సుడిగాలి పర్యటన చేస్తూ తన ప్రచారాన్ని ఇంటింటికి తిరిగి కొనసాగిస్తున్నారు, ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు, మరల జగన్ ముఖ్యమంత్రిని చేయడం ద్వారా మీ వార్డు, మన నియోజకవర్గం, తద్వారా మన రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలా జరగాలంటే ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు ముద్రను వేసి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు, ఇక్కడ మమ్మల్ని గెలిపిస్తే అక్కడ ముఖ్యమంత్రిగా జగన్ కూర్చోవడం తధ్యమన్నారు, కూటమి అభ్యర్థుల మాయమాటలను నమ్మొద్దని హేతువు పలికారు, కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ గేదెల మురళీకృష్ణ, వార్డు వైయస్సార్సిపి ఇన్చార్జ్ దొడ్డి కిరణ్, వార్డు అధ్యక్షులు అయితం శెట్టి గోపి, పిఎసిఎస్ చైర్మన్ హాల్లో పైడిరాజు, వార్డు మాజీ కార్పొరేటర్ అయితంశెట్టి కోటేశ్వరరావు, నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్ల శ్రీను, క్లస్టర్ ఇంచార్జ గేదెల మురళీకృష్ణ, వార్డు వైయస్సార్సిపి ఇన్చార్జ్ దొడ్డి కిరణ్, వార్డు అధ్యక్షులు అయితం శెట్టి గోపి, పిఎసిఎస్ చైర్మన్ హాల్లో పైడిరాజు, వార్డు మాజీ కార్పొరేటర్ అయితంశెట్టి కోటేశ్వరరావు, నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ




అక్షర విజేత కొండపాక

వెంకటరామిరెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలి
వేలేటి రాధాకృష్ణ శర్మ
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్

ఈరోజు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండపాక మండలం బందారం మరియు రాంపల్లి గ్రామాలలో బారాస కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఈ ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్, రైతుబంధు సమితి మాజీ కోఆర్డినేటర్ రాగాల దుర్గయ్య, మాజీ ఎంపీపీలు బొద్దుల కనకయ్య, రాధా కిషన్ రెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి లు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడ్డగోలు అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని అన్నారు.

6 గ్యారంటీలు అని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు పాలన అందించడంలో ఫెయిల్ అయిందని అన్నారు.

పది సంవత్సరాలు కేసీఆర్ పరిపాలనలో సబండవర్ణాల సంక్షేమం కోసం అనేక రకాల సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన ఘనత కేసిఆర్ కే దక్కిందన్నారు.

రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తానన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నమ్మిన ప్రజలను నట్టేట ముంచిందన్నారు.

రాష్ట్రంలో మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

దేశంలో ప్రజలను మోసం చేస్తున్న బిజెపి పార్టీలను ఎండగట్టి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలంటే అది ఒక బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా ఉన్న వెంకటరామిరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఉందని అన్నారు.

100 కోట్ల రూపాయల సొంత నిధుల తో పేద ప్రజల కోసం ట్రస్టు ఏర్పాటు చేస్తానని గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వెంకటరామిరెడ్డి కి ప్రజల మద్దతు ఉంటుందన్నారు.

వెంకటరామిరెడ్డి విద్యావంతుడు చదువుకున్న వ్యక్తి సమాజం పట్ల ఇక్కడ ప్రజల పట్ల పూర్తిగా అవగాహన కలిగిన వ్యక్తి అలాంటి వెంకటరామిరెడ్డి ని గెలిపిస్తే ఇక్కడి ప్రజల కోసం ఇక్కడి ప్రాంత ప్రయోజనాల కోసం పార్లమెంట్లో అనర్గళంగా కొట్లాడి మెదక్ పార్లమెంటుకు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని అన్నారు.

మేం గడపగడపకు ప్రచారానికి వెళితే దేవుని లాంటి కెసిఆర్ ను దూరం చేసుకున్నందుకు బాధపడుతున్నామని ఈ నాలుగు నెలల కాంగ్రెస్ పాలనలో నరకం అనుభవిస్తున్నామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ అయితేనే శ్రీరామరక్ష అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పెద్ద సాయిగారి యాదగిరి, గురజాడ బాలాజీ, సీనియర్ నాయకులు మంద శ్రీనివాసరెడ్డి, దోమల ఎల్లం, గొట్టే ఐలయ్య పిల్లి నాగరాజు గురజాడ బాలాజీ బందారం గ్రామ అధ్యక్షులు నీల వెంకటేష్, బట్ట వెంకటేష్, ఏ మల్ల రాజిరెడ్డి, కాసాపురం సంజీవరెడ్డి, రాముల యాదగిరి, దొమ్మాట మైపాల్ రెడ్డి, బాల బ్రహ్మం, చిట్కుల సురేందర్ రెడ్డి, ఎలుక రాజిరెడ్డి, సీత యాదగిరి, గుడిమల్ల బాలరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ బాల నర్సయ్య, జిగ్ర రాజు, మంతూరి రాములు, దోమల శ్రీశైలం, పల్లె బాబు, చింతల శ్రీనివాస్, కోడెల మల్లేశం, పెరుగు ఆంజనేయులు తోపాటు బందారం మరియు రాంపల్లి గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.




## ప్రచారంలో దుంకుడు పెంచిన బిజెపి



అక్షర విజేత పెబ్బేర్

నేడు 3వ వార్డు,పెబ్బేరు మున్సిపాలిటీ 5వ వార్డ్ ,మరియు 6వ వార్డ్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పెబ్బేరు టౌన్ లోబిజెపి కార్యకర్తలు భారీ ఎత్తున ప్రచారం చేసి ఓటర్లకు ప్రభుత్వం చేసిన పనులుచెప్పడం ఈ ప్రచారంలో పార్టీ కార్యకర్తలుమరియు సీనియర్ నాయకులు నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ తరపున నేడు పెబ్బేరు మున్సిపల్ 5వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఈనెల 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని నరేంద్ర మోదీని అఖండతో మెజార్టీతో గెలిపించిఆశీర్వదించవలసిందిగా కోరడం జరిగింది

## మహిపాల్ రెడ్డి హత్య కేసును ఛేదించిన పోలీసులు

# మద్యం మత్తులో ఘర్షణ హత్య




అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండలం రాజారం లో ఏప్రిల్ 22 వ తేదీ న రామన్న పేట గ్రామానికి చెందిన ముస్కు మహిపాల్ రెడ్డి ని హత్య కేసును మల్యాల పోలీసులు చేదించి ఇద్దరు నిందితులను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.సిఐ నీలం రవి తెలిపిన ప్రకారం రామన్నపేట గ్రామానికి చెందిన ముస్కు మహిపాల్ రెడ్డి జగిత్యాల లావణ్య చికెన్ సెంటర్లో పనిచేసేవాడని ఏప్రిల్ 22 వ తేదీ ముస్కు మహిపాల్ రెడ్డి అతని స్నేహితుడు ఎ 2 రాంపల్లి మహేందర్ బాలాజీ బార్ లో మద్యం సేవిస్తుండగా,మహేందర్ కు తెలిసిన వ్యక్తి ఎ 1 సిద్ధిబియా రావడంతో మహిపాల్ కు పరిచయం చేసి ముగ్గురు కలిసి మద్యం సేవించారు.బార్ నుండి బయటకు వచ్చిన వారు మద్యం సరిపోకపోవడంతో ముగ్గురు కలిసి ఆటోలో వెళ్లి ధరూర్ లో మద్యం కొనుగోలు చేసి రాజారామ్ గ్రామ శివారు ఎస్సారెస్పీ కెనాల్ గేట్ల వద్ద కూర్చొని మద్యం సేవిస్తున్న సమయంలో మహిపాల్ రెడ్డి సిద్ధి బియాకు మద్యం పోయకపోవడంతో వారి మధ్య ఘర్షణ జరిగి మహిపాల్ రెడ్డి వారిని దుర్భాషలాడాడు.వారు సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడంతో మహేందర్ మరియు సిద్ధి బియా ఇద్దరు కలిసి మహిపాల్ రెడ్డి పై దాడి చేశారు,మహిపాల్ రెడ్డికి నోటి నుండి రక్తస్రావం కావడంతో హతమార్చి కాల్చి వేయడానికి ఆటోలో ఉన్న చెదరి అరటిపండ్ల ట్రే బాక్సును మైపాల్ రెడ్డి పొట్టపై పెట్టి వారి వద్ద ఉన్న లైటర్ తో నిప్పు అంటించారు.హత్యానంతరం కరీంనగర్ లో తిరుగుతూ పోలీస్ లు వెతుకుతున్నారనే ఆలోచనతో ఇంట్లో నుండి డబ్బులు తీసుకుని హైదరాబాద్ పారిపోవాలనే ఆలోచనతో ఆటోలో వస్తుండగా మంగళవారం కొండగట్టు లో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులను చూసి,వెనుకకు తిరిగి పారిపోయే ప్రయత్నం చేస్తున్న వారిని పట్టుకున్నట్లు తెలిపారు.నిందితుడు రాంపల్లి మహేందర్ పై జగిత్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో దొంగతనానికి సంబంధించిన పలు కేసులు ఉన్నాయని,కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించనున్నట్లు తెలిపారు.



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం మే 1,2024

# యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది -ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ డిస్ట్రిక్ట్ హజ్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం నిజాం ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన హజ్ ట్రైనింగ్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరానికి ముఖ్యఅతిథిగా ముహమ్మద్ అలీ షబ్బీర్, నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కుస్రో పాషా, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు పాల్గొన్నారు. మత పండితులు ముఖ్యమైన లాజిస్టిక్ ఏర్పాట్లు, హజ్ యాత్ర సన్నాహాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా హజ్ యాత్రికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. హజ్ యాత్రికులు హజ్ శిక్షణా శిబిరాల్లో పాల్గొని వారి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ హజ్ యాత్రికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, మక్కాలో కూడా ఇక్కడి నుండి వెళ్ళిన వారికి ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు.

# వెంకటరామిరెడ్డి ని భారీ మెజార్టీ గెలిపించాలి సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎల్లు రవీందర్ రెడ్డి



అక్షర విజేత నంగునూరు:-

నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి ముండ్రాయి గ్రామాల్లోని రెడ్డి సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయటం చేయడం జరిగింది సిద్దిపేట రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏల్లు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది రెడ్డి సంఘ సభ్యులందరూ పార్టీలకతీతంగా కలిసిమెలిసి ఐక్యమత్యంగా ఉండాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి , టిఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి పలు గ్రామాల రెడ్డి సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు రెడ్డి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# గంగాయిపల్లి గ్రామంలో దర్గ పునర్నిర్మాణానికీ విరాళం అందజేసిన ప్రముఖ సంఘ సేవకులు ! జడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా!!



అక్షర విజేత ,శివంపేట.

శివంపేట మండల కేంద్రంలోని గంగాయిపల్లి గ్రామంలో దర్గ పునరుద్ధరించడానికి నిర్మాణానికీ మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు, ప్రముఖ సంఘ సేవకులు, శివ్వంపేట జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి రూ,,15000 ల రూపాయలువిరాళం అందజేశారు.

ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యూత్ విభాగాం మండల అధ్యక్షులు పవన్ కుమార్ గుప్త, సదానందం, శ్రీశైలం, ఎండి హుస్సేన్ ,తలారి సురేష్, జహాంగీర్, మరియు పబ్బమహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ప్రెస్ మీట్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కామెంట్స్



అక్షర విజేత, మధిర

గత ఎన్నికలో అప్రజాస్వామిక బీఆర్ఎస్ పార్టీని బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నాం.

మూడు మాసాల్లోనే మేము చెప్పిన గ్యారంటీలు అమలు చేసి చూపించాం

చెప్పిన హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయకుండా కేసీఆర్ పాలన చేశారు.

అందుకే ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు గ్రామాల్లో తిరుగుతుంటే.. అధికారంలో ఉన్నప్పుడు హామీలు అమలు చేయకుండా.. మళ్లీ ఇప్పుడు వస్తున్నారా అని ప్రశ్నిస్తున్నారు.

ఆడా బిడ్డలను మహాలక్ష్ములుగా మేము చూస్తున్నాం.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలి.

పేదలకు మేము చెప్పినట్లుగా ప్రతి నియోజకవర్గంలో 3,500 రెండు గదుల ఇందిరమ్మ ఇండ్లు ఇష్టం.

ఎన్నికల కోడ్ పూర్తవ్వగానే అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రెండు గదుల ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాము.

మేము అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు నెలల్లోనే 90 శాతం మంది రైతులకు రైతు బంధు వేయడం జరిగింది.

రైతులకు పెండింగ్ లోనున్న ఇన్సూరెన్స్ డబ్బులు కట్టాము.

కేసీఆర్ మీటింగ్ పెడతాడు.. ఆయనే కరెంట్ కట్ చేసుకుంటాడు.. ట్విట్టర్ లో మాత్రం కరెంట్ కట్ అంటూ పెడతాడు.

రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రయత్నం చేస్తోంది. ఇందుకు బీఆర్ఎస్ కూడా సహకరిస్తోంది.

## ఉచిత విద్యుత్ ను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది

# కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ఉమ్మడి రాష్ట్రంలో ఉచిత విద్యుత్ ను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం బోధన్ నియోజకవర్గంలోని రేంజర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గుత్పా ఎత్తిపోతల పథకాన్ని సుదర్శన్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా బావులపై ఆధారపడి సాగు చేసే రైతులకు విద్యుత్ బారం కాకూడదని ఉద్దేశంతో 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉచిత విద్యుత్ ప్రారంభించారని గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు 2004 నుండి 2014 వరకు పదేళ్ల కాలంలో ధాన్యం మద్దతు ధర 450 నుండి 1350 మూడింతలు పెంచామన్నారు. మోడీ 10 ఏళ్ల పాలన కాలంలో మద్దతు ధర 1350 నుండి 2200 నుండి వరకు మాత్రమే పెరిగిందని అన్నారు. మోడీ రైతులకు రుణమాఫీ చేస్తే సోమరిపోతులు అవుతారంటు, అంబానీ ఆదాని వంటి బడా వ్యాపార వ్యక్తులకు 16 లక్షల కోట్లు మాఫీ చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో 2008-09లో రైతులకు ఏక మొత్తంగా లక్ష రూపాయల రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. పంట రుణాలు తీసుకున్న రైతులు ఎవరు అప్పు కట్టాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం బ్యాంకుకు పూచికత్తుగా ఉండి ఆగస్టు 15 నాటికి 2లక్షలు మాఫీ చేసి, కొత్త రుణాలు ఇప్పిస్తామన్నారు. ఎమ్మెల్సీ, మాజీ ఎంపీ కవిత చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామినిచ్చిందని, ప్రస్తుతం మూసేశారని విమర్శించారు. ఎంపీగా గెలిచిన తర్వాత గ్రామాల్లోని రైతులను కలువని అరవింద్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. చక్కెర కర్మాగారం వచ్చే ఏడాది డిసెంబర్లో గా పునః ప్రారంభిస్తాం. పీ ఎఫ్ ఉన్నా బీడీల పెన్షన్ రాని కార్మికులందరికీ పెన్షన్ అందిస్తాం. గల్ఫ్ కార్మికులను బిజెపి ఆదుకోలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు గల్ఫ్ లు అకాల మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రైతులకు అండగా ఉండే రైతు బిడ్డను పార్లమెంటులో గళం ఎత్తే అవకాశం ఇవ్వండి అని జీవన్ రెడ్డీ కోరారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు గల్ఫ్ లు అకాల మరణం పొందిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. రైతులకు అండగా ఉండే రైతు బిడ్డను పార్లమెంటులో గళం ఎత్తే అవకాశం ఇవ్వండి అని జీవన్ రెడ్డీ కోరారు.

# ఎంపీ అభ్యర్థి రోడ్ షోకు బయలుదేరిన మండల ప్రజలు



అక్షర విజేత గజ్వేల్ :(మర్కుక్)

మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి కార్నర్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హరీష్ రావు వస్తున్న సందర్భంగా పెద్ద ఎత్తున మండల ప్రజలు జగదేవపూర్ కు తరలి వెళ్లారు. మార్కుక్ మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రామచంద్ర ఆదేశానుసారం శివార్ వెంకటాపూర్ ఎంపీటీసీ తుమ్మల లక్ష్మి నర్సమ్మ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున జగదేవపూర్ రోడ్ షో లో పాల్గొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి హాజరయ్యారు. శివారు వెంకటాపూర్ బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గోగు పెంటయ్య, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బచ్చల జహంగీర్,పుట్ట జహంగీర్, పుట్ట బాల్ నర్సయ్య శేరు పోచయ్య, బాల్ చంద్రం,గుల్లె పల్లి కిషన్ గౌడ్, భాస్కర్ గౌడ్, ప్రవీణ్, జమిందార్, శేఖర్, బి ఆర్ ఎస్ నాయకులు దయానంద్, ప్రసాద్, కర్ణాకర్, మధు, ప్రకాష్,కార్యకర్తలు యువకులుమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమంలో ఆనందుకు వీరాభిమాని తన కుడిచేతి భుజంపై ఆనంద్ టాటూ



అక్షర విజేత గోపాలపట్నం:: అభిమానం అనేక రకాలుగా ఉంటుంది, తన కుమారుడిదొ కుమార్తెదొ లేదా తన తల్లి తండ్రిదొ, మరీ లేదంటే తన జీవిత భాగస్వామిదొ పేరుగాని చిత్రం గానీ టాపుగా తన శరీరంపై వేయించుకోవడం ఈమధ్య కాలంలో ఫ్యాషన్ అయిపోయింది, అలా కాకుండా తను అభిమానించిన నాయకుని చిత్రాన్ని టాటూగా వేసుకోవడం చూస్తే ఒక మనిషి పై అభిమానం ఈ రకంగా కూడా ఉంటుందా అని ఆశ్చర్యపోక తప్పదు, గ్రేటర్ విశాఖ 89వ వార్డు పరిధి కొత్తపాలెం కు చెందిన యువకుడు యాచర్ల అనిల్ కుమార్ తన కుడి చేతి భుజంపై తన వీరాభిమాని అయినటువంటి వైయస్సార్సీపి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ కుమార్ చిత్రాన్ని టాటుగా వేసుకుని తన వీరాభిమానాన్ని చాటుకున్నాడు, 19 నెలలుగా పశ్చిమ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నా ఆడారి అన్ని వర్గాల వారిపై సమానంగా తన అభిమానాన్ని చాటుకుంటున్నారు, ముఖ్యంగా యువతకు ఉద్యోగాల కల్పన విషయంలో ఆయన తీసుకుంటున్న చర్యలు అందరినీ ఆకర్షిస్తున్నాయి, ఈ నేపథ్యంలో యువతకు ఆడారి ఆనందు అంటే విపరీతమైన అభిమానం పెరిగి, ఆ అభిమానమే ఓ యువకుడు తన చేతి భుజంపై ఆనంద్ కుమార్ చిత్రపటాన్ని టాటూగా మలుచుకునే దిశగా మారింది, తన వీరాభిమానిని ఆనంద్ కుమార్ అభినందించి, వైసీపీ విజయానికి యువత కీలక పాత్ర పోషించాలని కోరారు.



విజేత
బుధవారం మే 1,2024
హైదరాబాద్



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



## పదవ తరగతిలో మరికల్ విద్యార్థులు విజయకేతనం
## గౌతమ్ మోడల్ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఘనసన్మానం




అక్షర విజేత: మరికల్ /ధన్వాడ

నారాయణపేట జిల్లా మరికల్ మండలం పెద్దచింతకుంట సమీపం దగ్గర లాల్ కోట క్రాస్ రోడ్ వద్ద ఉన్న గౌతమ్ మోడల్ హై స్కూల్ పదవ తరగతి ఫలితాలలో అత్యధిక జిపిఏ సాధించిన స్కూల్ విద్యార్థులు సోఫియా 10/10 జిపిఏ, స్పందన 9.8 జిపిఏ,
కీర్తనా 9.5 జిపిఏ,
కావేరి 9.3,జిపిఏ,
నవ్య 9.2 జిపిఏ,
మహీన్ 9.0 జిపిఏ,
9 పైగా 6 గురు విద్యార్థులు
8 పైగా 8 విద్యార్థులు
7 పైగా 2 విద్యార్థులు
మొత్తం 17 మంచి విద్యార్థులు100% ఉత్తీర్ణత సాధించారు. 10 /10 జిపిఏ సాధించిన విద్యార్థినికి మరియు మిగతా విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం తరఫున ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కొత్తపల్లి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన వికారాబాద్ వైస్ ఎంపీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతిభ

వికారాబాద్ మండల వైస్ ఎంపీపీ కొండి రాములు మంగళవారం బిఆర్ఎస్ పార్టీని వదిలి బిజెపిలో చేరారు. బిజెపి వికారాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ వడ్ల నందు ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కొండి రాములు మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి బీజేపీ లో చేరినట్లు ఆయన తెలిపారు. ఎంపీ ఎన్నికల్లో నీతి నిజాయితీపరులైన కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

## సురేష్ కు మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేసిన సంఘ సేవకులు! జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!

అక్షర విజేత, శివంపేట.



శివంపేట్ మండల కేంద్రంలో నీగంగాయిపల్లి గ్రామంలో తలారి సురేష్ కు ఆపరేషన్ అయినందున వారికి మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు ప్రముఖ సంఘ సేవకుడు శివంపేట్ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యాత్ విభాగాం మండల అధ్యక్షులు పవన్ కుమార్ గుప్తా, సదానందం ,శ్రీశైలం ,ఎండి హుస్సేన్, తలారి సురేష్, జహాంగీర్ మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బీజేపీతోనే సాధ్యం

### బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నరేంద్రమోదీ
### మాదిగలందరూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలి
### కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీతి, నిజాయితీపరుడు
### ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నరేంద్రమోదీ అని ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కొనియాడారు. మాదిగల హక్కులు, ఎస్సీ వర్గీకరణ సాధనకు హామీ ఇచ్చిన బిజెపిని గెలిపిద్దామని మందకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని అనంతగిరిలో హరిత రిసార్టులో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. 1994 లో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో మాదిగల వర్గీకరణ ఉద్యమ ప్రస్థానం కొనసాగిందని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రకారం ఎవరి వాటా వారికి రిజర్వేషన్లు దక్కాలని ఆయన సూచించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎస్సీ వర్గీకరణ కోసం కృషి చేయలేదని మందకృష్ణ విమర్శించారు. ప్రధాని నరేంద్రమోడీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపారని ఆయన గుర్తు చేశారు.. మాదిగల అభ్యున్నతే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ కొసం ప్రధాని సంపూర్ణ మద్దతు తెలపడం విశేషమని ప్రశంసించారు. మాదిగలు, ఉపకులాలు ప్రధాని నరేంద్రమోడీ కి మద్దతు తెలపాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీల మీద హామీలు ఇచ్చారు. కానీ, ఎస్సీ వర్గీకరణ ఇంత వరకు అమలుకు నోచుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ జనాభాలో మాదిగలు నూటికి ఎనభై శాతం ఉన్నారని గుర్తు చేశారు. మే 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో మాదిగలు పెద్ద సంఖ్యలో ఓటు వేయనున్నారని ఆయన ఆకాంక్షించారు. మాదిగ జాతి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయరాదని మీడియా ముఖంగా సూచించారు. మాదిగల హక్కుల కోసం ప్రశ్నించిన వారిని నిర్బంధం చేసి కేసిఆర్ జైల్లో పెట్టారని ఘాటుగా స్పందించారు. సుప్రీంకోర్టు ఫిబ్రవరి 6,7,8 తేదీలలో ఎస్సీ వర్గీకరణ కొరకు అనుమతించినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. మాదిగలు తమ బిడ్డల భవిష్యత్తు కోసం న్యాయంగా పోరాడుతున్నారని ఆయన గుర్తు చేశారు. మాదిగలు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని బలపరుస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మందకృష్ణ సూచించారు.కొండావిశ్వేశ్వర్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించడానికి అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన చెప్పారు. మీడియా సమావేశంలో చేవెళ్ల మాజీ ఎంఎల్ఏ కెఎస్ రత్నం,జిల్లా బిజెపి అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి, వడ్ల నందు, వికారాబాద్ కాంటెస్టెడ్ ఎంఎల్ఏ పెద్దింటి నవీన్ కుమార్, పాండుగౌడ్ బిజెపి, ఎంఆర్పిఎస్, ఎంఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్ లో పాల్గొన్న:మాజీ మంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సార్





అక్షర విజేత

పెబ్బేరు మున్సిపాలిటీ నందు %ూజీూ% క్యాంప్ గ్రౌండ్ నందు పార్టీ నాగర్ కర్నూల్ ప్రవీణ్ కుమార్ గెలవాలని మార్నింగ్ వాక్ లోపాల్గొని ప్రజలను అడుగుతున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సార్
గ్రౌండ్ నందు క్రీడాకారులతో సరదాగా కాసేపుఫుట్ బాల్, క్రికెట్ ఆడటం జరిగింది. అనంతరం పట్టణ వార్డులలో తిరుగుతూ పట్టణ ప్రజలను, పండ్లు, కూరగాయల, దుకాణదారుల వ్యాపారస్థులను కలిసి పార్టీ అభ్యర్థి %=ూ% ప్రవీణ్ కుమార్ గారి గుర్తు కారు గుర్తు పై ఓటు వేసి, వేయించగలరనిప్రజలను కోరారు.
ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ పాలక వర్గ సభ్యులు,%దీ=ూ% పార్టీ కార్యకర్తలు,టౌన్, మండల అధ్యక్షులు,నాయకులు,యువకులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి ని అధిక మెజార్టీతో గెలిపించాలి.
## జెడ్పి చైర్ పర్సన్ సరిత



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి

గద్వాల పట్టణంలోని జమ్మిచేడుఫంక్షన్ హాలో మంగళవారం జరిగిన నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో భాగంగా గద్వాల నియోజకవర్గం లోని మండల,గ్రామ,మున్సిపాలిటీ ముఖ్య నాయకుల సమావేశం జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి,ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ హాజరైనారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలుపే లక్ష్యంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పని చేయాలని, అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తు మరో 5 గ్యారంటీలకు శ్రీకారం చుడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు పోతుందని,6 గ్యారంటీలు పక్కగా లబ్ధిదారులకు అందజేయడనికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని, కొంతమంది మూరు?లు ప్రభుత్వంపై బురద చలే ప్రయత్నాలు చేస్తూ అమలు చేయడం లేదని అసత్య ప్రచారం చేస్తుందని ఎవరు కూడ అపోహలకు గురి కావాలసిన అవసరం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అనంతరం పార్లమెంటు ఎన్నికల కోడ్ రావడంతో కొన్ని పథకాలు అమలు కాలేదని, ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు పెర్కొన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధాని కావడానికి తెలంగాణ రాష్ట్రం నుండి అధిక స్థానాలు ఇవ్వడంతో పాటు నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి ని అధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ బండారి భాస్కర్, గట్టు తిమ్మప్ప,బండ్ల చంద్రశేఖర్ రెడ్డి,గంజిపేట్ శంకర్,మధుసూదన్ బాబు,గట్టు కృష్ణమూర్తి, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,సత్యనారాయణ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



అక్షర విజేత వీపనగండ్ల:

వీపనగండ్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ముఖ్య కార్యకర్త సమావేశానికి వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున తరలి రావడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని గెల్పే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి లోక్ సభ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మల్లురవిని అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వల్లభాపురం నారాయణరెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, ఎస్ వెంకటయ్య,రామ్ రెడ్డి,చిన్నారెడ్డి, బొల్లారం సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని గెల్పే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులు లాగా పనిచేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి లోక్ సభ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మల్లురవిని అత్యధికమైన మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వల్లభాపురం నారాయణరెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, ఎస్ వెంకటయ్య,రామ్ రెడ్డి,చిన్నారెడ్డి, బొల్లారం సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు



అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
బుధవారం మే 1,2024
హైదరాబాద్

# భర్త గెలుపుకై కృషి చేస్తున్న భార్యకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



అక్షర విజేత గోపాలపట్నం:: ప్రతి మగవాడి విజయం వెనుక ఆడది ఉంటుంది అన్నదానిని నిజం చేస్తూ నియోజకవర్గంలో వార్డులలో కలియ తిరుగుతూ, కాళ్లకు చక్రాలు కట్టుకుందా అన్నట్లుగా సుడిగాలి పర్యటనలు చేస్తూ తన భర్త ఆనంద్ కుమార్ గెలిపె ధ్యేయంగా ఆయన సతీమణి ఆడారి మాలతి నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు, నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఆమెకు హారతులతొ బ్రహ్మరథం పడుతున్నారు, తన భర్త ఆనంద్ కుమార్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్న ఆమెకు మంచి భరోసానిస్తున్నారు, దీంతో ఆనంద్ కుమార్ గెలుపు తథ్యమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు, ఈమె వార్డు అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తల సహకారంతో నియోజకవర్గ పరిధిలో తన భర్త చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ, రానున్న ఎన్నికలలో ఆనంద్ కుమార్ ని గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందని, దీనికి మీరు చేయవలసింది వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ కుమార్ ని, ఎంపీ అభ్యర్థి ఝాన్సీ లక్ష్మి అత్యధిక మెజారిటీతో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గం ప్రజలను ఆమె అభ్యర్థిస్తున్నారు, తన భర్త గెలుపె ధ్యేయంగా, ఉరుకులు పరుగులతో ప్రచారాన్ని నిర్వహిస్తున్న మాలతి కష్టానికి ఫలితంగా ఆనంద్ కుమార్ తప్పకుండా గెలుస్తారని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం





అక్షర విజేత పెబ్బేర్

ఈరోజు విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాల లో పెబ్బేరు మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ రైస్ ఫాతిమా తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడాలని ఆదర్శ పాఠశాలలో 97% ఉత్తీర్ణత సాధించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఆదర్శ పాఠశాల పేరును నిలబెట్టినందుకు విద్యార్థులను అభినందించారు. పరీక్షలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల్లో 12 మంది 9.0 పైగా జిపిఏ సాధించారని తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరినీ ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు

# హుషారుగా బెహరా ప్రచారం

అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ కు మద్దతుగా జీవీఎంసీ మాజీ కో ఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కరరావు నియోజకవర్గం పరిధి 91 వ వార్డు లో లక్ష్మీ నగర్, రామకృష్ణ నగర్, పాత



గోపాలపట్నం తదితర ప్రాంతాలలో తన అనుచర గణంతో గడపగడపకు వెళ్లి ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కోసం వివరిస్తూ 100% హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఆయన జగన్ ఒక్కరేనని తెలియజేస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆనంద్ కుమార్ ను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఝాన్సీ లక్ష్మిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు, కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, కన్వీనర్లు, రథసారథులు, వైయస్సార్సీపి నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ మారిన 89వ వార్డు టిడిపి కార్యకర్తలు



అక్షర విజేత గోపాలపట్నం:: విశాఖ పశ్చిమ నియోజకవర్గం 89వ వార్డు పరిధి ఖార్వేల్ నగర్, కొత్తపాలెం, సూర్య నగర్, చంద్ర నగర్, ప్రాంతాలకు చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు సోమవారం వార్డు నాయకులు గేదెల మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ సతీమణి మాలతీ మాట్లాడుతూ పార్టీలో కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకి గుర్తింపు ఉంటుందని పార్టీ విజయానికి అందరూ కృషి చేయాలని అన్నారు, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న ఆనంద్ కుమార్ ని ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఝాన్సీ లక్ష్మిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు పెడాడ రమణకుమారి మాట్లాడుతూ పదేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న గణబాబు ప్రజలను గాలికి వదిలేసాడని, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా కనీసం పట్టించుకోలేదని విమర్శించారు, ఎటువంటి పదవి లేకపోయినా నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఆనంద్ కుమార్ దాదాపు 800 పై చిలుక కుటుంబాలకు సొంత నిధులతో పింఛన్లు ఇచ్చే ప్రజా నాయకుడని కొనియాడారు, కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు, 89వ వార్డు వైసిపి అధ్యక్షులు అయితంశెట్టి గోపి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో చిగురుమామిడి ప్రభంజనం

## చిగురుమామిడిలో 94.2% ఉత్తీర్ణత



10 GPA

అక్షర విజేత:చిగురుమామిడి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో చిగురుమామిడి మండలం ప్రభంజనం సృష్టించింది. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మొత్తం 277 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 261 మంది విద్యార్థులు పాసయ్యారని, 16 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు మండల విద్యాధికారి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మొత్తంగా 94.2% ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. వీరిలో మోడల్ స్కూల్ కు చెందిన దాసరి సిరి వైష్ణవ్య 10 జీపీఏ సాధించినట్లు చెప్పారు. అలాగే ఆరుగురు విద్యార్థులు 9.8 జిపిఏ పొందినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, మండల విద్యాధికారి అభినందించారు.

డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత కూతురే సిరి వైష్ణవ్య. తమ కూతురు ఋు10జిపిఏ సాధించి మండల టాపర్ గా నిలవడం పట్ల దాసరి ప్రవీణ్ నేత కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తాను చదువుకున్న పాఠశాలకు పేరు తీసుకురావడం గర్వంగా ఉందని తమ కూతురిని ప్రోత్సాహించిన మాడల్ స్కూల్ ఉపాధ్యాయులకు దాసరి ప్రవీణ్ నేత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# వడ్ల కొనుగోలు కేంద్రంలో ఎండ కు తాళలేక రైతు మృతి



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండలం రాజంపేటకు చెందిన అయితరవేణి రాజేశం అనే యువరైతు ఆర్లకొండ ఫ్యాక్స్ నిర్వహిస్తున్న వడ్ల కేంద్రంలో వడ్లు నేర్పుతూ సుమారు ఒంటిగంట ప్రాంతంలో మృతి చెందాడు మృతునికి ఇద్దరు పిల్లలు కొడుకు 17 సంవత్సరాలు కూతురు 15 సంవత్సరాలు 10వ తరగతి చదువుతుంది ఈరోజే ఫలితాలు రావడంతో పాసైన సంతోషం లో ఉండగానే అంతలోనే తండ్రి కోల్పోయి విషాదంలో మునిగిపోయిన కుటుంబం రాజేశము దాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను నేర్పడానికి వెళ్లి ఎండ దెబ్బతో హఠాత్ మరణం చెందాడు దీంతో మృతిని కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి ఆ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు

# తీవ్ర ఎండ దెబ్బతో యువరైతూ మృతి

## ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హత్యనే

## ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే రైతు చనిపోయాడు

## తక్షణమే ప్రభుత్వము 25 లక్షల ఎక్స్ గ్రెషియ ఇచ్చి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్



అక్షర విజేత,చొప్పదండి:

చొప్పదండి మండలం రాగం పేట గ్రామానికి చెందిన రైతు ఐతరవేణి రాజేశం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వడ్లను నేర్పడానికి వెళ్లి ఎండ దెబ్బతో హఠాన్మరణం చెందాడు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సంఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు వెంటనే జరగాలి లేకుంటే ఇలాంటి ఘటనలు పునరాగం అవుతాయి. లారీల కొరత లేకుండా చూసి కొనుగోళ్ళను వెంట వెంటనే ప్రారంభించాలని కోరడం జరిగింది.

# పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు కలకుంట్ల స్వామి



అక్షర విజేత నంగునూరు :-

నంగునూరు మండల్ నర్మెట్ట గ్రామంలో గ్రామ బిజెపి నాయకులు ఉపాధి హామీ కూలీలకు సల్ల పాకెట్లు పంపిణీ చేయడం జరిగింది మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి రఘునందరావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు కలకుంట్ల సామి, మంతపురి అనిల్ నార్లపురం ఎల్లయ్య, రాజు, శీను,రాజశేఖర్ కృష్ణ, భీమ్,హరీష్,శేఖర్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో క్రైస్ట్ హై స్కూల్ ప్రభంజనం



అక్షర విజేత రామకృష్ణాపూర్

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రామకృష్ణాపూర్ గద్దరగడ్డిలోని క్రైస్ట్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. పాఠశాలలో చదువుతున్న 14 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 100 శాతం ఉత్తీర్ణతాగా పాఠశాల పేరు నిలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని దొడ్డి వైష్ణవి రాష్ట్రస్థాయి ర్యాంక్ 10/10 సాధించింది. 9.8 కంటే తక్కువ ర్యాంకులు సాధించిన విద్యార్థులు 13 మంది. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను క్రైస్ట్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ బినోయ్ మాథ్యూ అభినందించడం జరిగింది.